www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
22.09.2024
సంపుటి:2 సంచిక:327

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# జమిలి ముసుగులో కుట్ర



- దేశంమీద ఆధిపత్యం చెలాయించేలా ప్లాన్
- సీతారాం ఏచూరి గొప్ప లీడర్
- జీవితం మొత్తం పేదల కోసమే పోరాడారు
- ఆయన లాంటి వ్యక్తులు అరుదు
- కీలక సమయంలో ఆయన లేకపోవడం బాధాకరం
- ఏచూరి సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

> దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని రగిలించి.. పేదల పక్షాన గళం విప్పిన సీతారాం ఏచూరి మరణం తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామిక వేదికలపై మన కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ఏచూరి సంస్మరణ సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఏచూరిని కలిసినప్పడల్లా.. కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి గుర్తొచ్చేవారని అన్నారు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి సమకాలికుడుగా సీతారాం ఏచూరి ఉండేవారన్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

నమ్మిన సిద్ధాంతం కోసమే చివరి శ్వాస వరకు నిలబడిన వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. ఆయన బ్రతికి ఉన్నంత కాలం పేదల కోసం పోరాడారన్నారు. మరణాంతరం కూడా ఉపయోగపడాలన్న కుటుంబసభ్యుల నిర్ణయం ఎంతో గొప్పదన్నారు. యూపీఏ హయాంలో పేదలకు ఉపయోగపడే కీలక బిల్లులకు మద్దతు తెలపడంలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆయన్ను మార్గానిర్దేశకుడిగా భావిస్తారన్నారు.
జమిలి ఎన్నికల అశంపైనా రేవంత్ కీలక కామెంట్స్ చేశారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశంలో ఆధిపత్యం చేలాయించాలన్న కుట్ర జరుగుతోందన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబాలించాలనుకుంటున్న ఇలాంటి కీలక సమయంలో ఆయన



లేకపోవడం దేశ రాజకీయాల్లో తీరని లోటన్నారు. రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన ఇలాంటి సందర్భంలో ఆయన మరణం బాధాకరణన్నారు. మనకు దిక్సూచిలా ఉండాల్సిన సమయంలో మన మధ్య లేకపోవడం చింతించాల్సిన సమయమన్నారు. సీతారాం ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని.. విద్యార్థి దశ నుంచే దేశ క్రియాశీల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారన్నారు.
ఏచూరి స్ఫూర్తితో స్ఫూర్తితో జమిలి ఎన్నికల వ్యతిరేక పోరాటంలో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ సూచించారు. రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి మాట్లాడితే ప్రధాని స్పందించకపోవడం వారి ఫాసిస్టు విధానాలకు నిదర్శనమని మండిప్డడారు. అలాంటి భాషా ప్రయోగం చేసిన వారిని నియంత్రించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఇక అంతకు ముందు

..మిగతా 2 లో

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా
# ఆతిశీ ప్రమాణం

- మరో ఐదుగురు మంత్రులు కూడా..
- హాజరైన ఆప్ చీఫ్, మాజీ సీఎం కేజ్రీవాల్
- మూడో మహిళా ముఖ్యమంత్రిగా అతిశీ
- 2013లో రాజకీయాల్లోకి..
- అనతికాలంలోనే ముఖ్యమంత్రిగా అవకాశం



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఢిల్లీకి నూతన ముఖ్యమంత్రి వచ్చారు. సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా

..మిగతా 2 లో

## హరీశ్.. మల్లన్న సాగర్ కు వచ్చింది
# ఎల్లంపల్లి నీళ్లు

- కాళేశ్వరం నీళ్లు కాదు..?
- ప్రతిపక్షం గుడ్డిగా ఆరోపణలు చేస్తోంది
- కాళేశ్వరం కుంగిపోతే కుట్ర జరిగింది అంటారా?
- మిడ్ మానేరు నుంచి వరంగల్ వరకు ఎల్లంపల్లి నీళ్లే నింపాం
- వర్షపు నీటిని సద్వినియోగం చేసుకున్నాం
- మంత్రి పొన్నం ప్రభాకర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మల్లన్న సాగర్ కు వచ్చింది ఎల్లంపల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..? హరీష్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రతిపక్షం గుడ్డిగా మాట్లాడుతుందని మండిపడ్డారు. వాస్తవాలు చెప్పాలి అని మా ప్రయత్నం అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి అయ్యాకా.. ప్రారంభానికి వస్తా అని కిరణ్ కుమార్ రెడ్డి అంటే.. హెలికాప్టర్ పేల్చేస్తం అన్నం అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గుండె కాయ లాంటిదని తెలిపారు. రిడిజైన్ చేసిన ఇంజనీర్ కానీ ఇంజనీర్ కేసీఆర్ కట్టుకథలు అల్లారు అని కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం

..మిగతా 2 లో






## హరీశ్.. మల్లన్న సాగర్ కు వచ్చింది

# ఎల్లంపల్లి నీళ్లు

**మొదటిపేజీ తరువాయి**

కుంగిపోతే.. కుట్ర జరిగింది అన్నారని తెలిపారు. మిడ్ మానే రు నుండి వరంగల్ వరకు రిజర్వాయర్లు నింపింది ఎల్లంపల్లి నుండే అని క్లారిటీ ఇచ్చారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకున్నది ప్రభుత్వం అన్నారు.గౌరవెల్లి నీ కూడా నింపుకోవాలి అని మేము చూస్తున్నామని తెలిపారు. మల్లన్న సాగర్ పోటీపడి.. హరీష్‌రావు హడావుడి చేసి మల్లన్న సాగర్.. ఎల్లంపల్లి నుండి నింపిందే అన్నారు. మల్లన్న సాగర్ నింపినందు కు అభినందనలు చెప్తారు అనుకున్నామన్నారు. హరీష్ సమాధానం చెప్పాలి.. మల్లన్న సాగర్ కి వచ్చింది ఎల్లం పల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..? అని ప్రశ్నించారు. కాళే శ్వరం లో అంతర్భాగం అనడం కాదన్నారు. ఎల్లంపల్లి నీళ్ళతో నే మల్లన్న సాగర్ నిండిందని తెలిపారు. ఎల్లం పల్లి నువ్వు కట్టినవా? అని ప్రశ్నించారు. మిడ్ మానే రు స్టార్ట్ చేసింది నేను.. పేరు మార్చినంత మాత్రానా.. ప్రాజెక్టుల రూపం మారదన్నారు. కాళేశ్వరం ఫెయిల్ ప్రాజెక్టు.. కాళేశ్వరం కుంగి పోయినప్పుడు అధికారం లో మేము లేమన్నారు. కాళేశ్వరం లో ఏం జరిగింది అని కమిషన్ తేల్చుద్ది అని తెలిపారు.



## ఢిల్లీ ముఖ్యమంత్రిగా

# ఆతిశీ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పా టుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ డంతో.. తాజాగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వారంతా కేజ్రీవాల్‌ను కలిశారు. ఢిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ప్రతినబూనిన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో.. ప్రస్తుతం కార్యక్రమం నిరా డంబరంగా జరిగింది. షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత ఢిల్లీ సీఎం పదవి చేపట్టిన మూడో మహిళగా ఘనత సాధించిన ఆతిశీ.. అతి పిన్న వయస్కురాలైన ముఖ్యమంత్రి కావడం మరో విశేషం. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్‌ది ఉన్నత విద్యావంతుల కుటుంబం. దిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేసిన ఆమె.. ఢిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలివాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఢిల్లీ కేబినెట్‌లో ఏకైక మహిళామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఇలా అడుగడుగునా తనదైన రాజకీయ చతురతను ప్రదర్శించిన ఆమె.. దశాబ్ద కాలంలోనే తిరుగులేని లీడర్‌గా ఎదిగారు.

# రేవంత్ మాటలు కోటలు దాటుతాయి

- చేతలు గడపదాటవు
- సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది
- బోనస్ పేరుతో పెద్ద బోగస్
- లాభాల వాటాలో 50 శాతం కోత
- కార్మికుల ఆశలు అడియాసలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పారని విమర్శించారు. సింగరేణి సంస్థ గడించిన లాభాల ఆధారంగా కార్మికులకు ఇచ్చే బోనస్‌ను కూడా బోగస్ చేశారని మండిపడ్డారు. సింగరేణి లాభాల వాటాలో 50 శాతం కోత విధిస్తూ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయా న్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఎంతో శ్రమించి సంస్థకు డబుల్ ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా వస్తుం దన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసిందని విమర్శించారు. 202223 గత ఆర్థిక సంవత్స రంలో వచ్చిన లాభాలు రూ.2222 కోట్లు అయితే దీనిలో 32 శాతం అనగా దాదాపు రూ.710 కోట్ల రూపాయలు కార్మికులకు అందించామని గుర్తుచే శారు. 202324కు వచ్చిన లాభాలు రూ.4701 కోట్ల రూపాయలు కాగా ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు పంచితే మొత్తంగా దాదాపు రూ.1550 కోట్ల రూపాయలు కార్మికులకు రావాల్సి ఉందని తెలిపారు. కానీ కార్మికులకు ప్రకటించింది కేవలం రూ.796 కోట్లు. అంటే ఇది 16.9 శాతం మాత్రమేనని.. కార్మికులకు హక్కుగా రావాల్సిన మిగతా వాటా 754 కోట్లు ఏమయ్యాయని ప్రశ్నిం చారు. లాభాలేమో రూ.4,701 కోట్లు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించడం ఏమిటని హరీశ్‌రావు ప్రశ్నించారు. మిగతా రూ.2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టడం ఏమిటని నిలదీశారు. ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. కేసీఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకుపోయింద ని హరీశ్‌రావు గుర్తుచేశారు. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బాటలో పట్టించారని తెలిపారు. కా ర్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో 2008 09 నుంచి 201011 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 16 శాతమే అని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవ హరించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్ప డిన తొలి సంవత్సరం (201415)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను ప్రకటించారని గుర్తుచేశారు. 202223లో కార్మికు లకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దని విమర్శించారు. ఘనంగా చెప్పుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు వాటా విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. ఉద్యోగుల సంఖ్యను కుదించి 5 వేల బోనస్ కొందరికే పరిమితం చేయడం మరో మోసమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, మొత్తం 4701 కోట్లలో 33% బోనస్‌గా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వా న్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్య మంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆ ర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కా ర్మికుల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.



# కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం

- 42,000 కు లడ్డు ప్రసాదం దక్కించుకున్న మేదాన్ష్ రెడ్డి.
- యువనాయకులు ప్రదీప్ రెడ్డి, ప్రేమ్ చంద్ రెడ్డి లను అభినందించిన స్థానికులు.

**కూకట్ పల్లి, విశాలభారతి:** పద్నాలుగు రోజులు విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం కార్యక్ర మం యువ నాయకులు ప్రదీప్ రెడ్డి,ప్రేమ్ చంద్ రెడ్డి ల ఆధ్వర్యం లో కన్నుల పండుగగా జరిగింది.శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మహాత్మా గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్ లో కొలువైన వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపి, లడ్డు వేలం పాట నిర్వహించా రు అత్యంత కోలాహలంగా సాగిన వేలం లో మేదాన్ష్ 42,000 రూపాయలకు లడ్డు ప్రసాదం దక్కించుకు న్నారు. అనంతరం డప్పు దరువులు ,సాంస్కృతిక కా ర్యక్రమాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగాయి. కాళీ మాత వేషధారణలతో చేసిన నాటకం చూపరులను ఆకట్టుకున్నాయి.చిన్నారులు ఉట్టి కొట్టడం, మహిళలు చేసిన నృత్యాలతో ఆ పరిసరాలు పండుక కల సంతరించుకుంది.భారీ ఊరేగింపు గా వినాయకున్ని పరికి చెరువులో ని గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో భక్తులు కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# జమిలి ముసుగులో కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్.. ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిం చారు. పూటకో పార్టీ మార్చే నేటి రోజుల్లో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన గొప్ప వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. నేటి తరం తన లాంటి నాయకులకు ఆయన స్ఫూర్తి అని అన్నారు.

**ఆదర్శ నేత సీతారం ఏచూరి**
**- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

పదవుల చుట్టూ పరిభ్రమించే నేటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కొనియాడారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని, ఈ రోజుల్లో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత సీతారం ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం సీతారం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో తమ బంధం రక్త సంబంధం అని పేర్కొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరి జీవితం తనలాంటి వారికి ఆదర్శం అని అన్నారు. తాము ఓట్ల రాజకీయంలో వె నుకబడ్డా ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నామని, ప్రజల మనసుల్లో ఉన్నామని సీతారాం ఏచూరి చెప్పిన మాటలు ఇప్పటికీ తనకు గుర్తున్నాయన్నారు.

శ్రద్ధాంజలి

అంత్యక్రియలు
తేది: 22-09-2024
స్థలం :
కామరెడ్డి గూడెం, దేవరుప్పుల మండలం, జనగాం జిల్లా.

మీ రూపం మా కళ్ళెదుట ఉంది
మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి
మీ చెరగని చిరునవ్వుతో మా
మనస్సులో చిరస్థాయిగా నిలిచిన మీ
మరణం మాకు తీరనిలోటు



కీ॥శే అప్పిడి సోమిరెడ్డి గారు
మరణం: 21-09-2024

ఇట్లు : మీ కుటుంబసభ్యులు
కుమారులు:
అప్పిడి యాదవ రెడ్డి, అప్పిడి ఉపేందర్ రెడ్డి, అప్పిడి చంద్రారెడ్డి



# ఉద్యోగులకు రోజుకు 8 గంటలు చాలు

- వారానికి 5 రోజులు మాత్రమే పని ఉండాలి
- పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి
- పని ప్రదేశాల్లో మానవహక్కులను అడ్డుకోకూడదు
- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో;**

ఉద్యోగులకు రోజుకు 8 గంటలు చొప్పున, వారానికి 5 రోజులు మాత్రమే పని ఉండాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. వారానికి ఎట్టి పరిస్థితుల్లోనూ 40 గంటలకు మించి పని ఉండకూదని, ఇందుకోసం పార్లమెంట్ లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఇటీవల పని ఒత్తిడితో మృతి చెందిన యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగిని అన్నా సెబాస్టియన్ తండ్రిని శశిథరూర్ పరామర్శించారు. రోజుకు 14 గంటల పాటు నాలుగు నెలలు పని చేసి తీవ్ర ఒత్తిడితోనే ఆమె ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రోజుకు 8 గంటలు, వారానికి 5 రోజులకు మించి ఉద్యోగులతో పని చేయించకూడదు. అన్ని పని ప్రదేశాల్లో ఫిక్స్‌డ్ క్యాలెండర్ ఉండాలి. పని ప్రదేశాల్లో మానవహక్కులను అడ్డుకోకూడదు. అమానవీయ చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధించేలా చట్టం తీసుకురావాలి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఉద్యోగులు వారానికి 40 గంటలు పని చేసే అంశాన్ని లేవనెత్తుతా" అని శశిథరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఛార్టర్డ్ అకౌంటెంట్గా పనిచేసిన కోచికి చెందిన అన్నా సెబాస్టియన్ ఈ ఏడాది జులై 20న మరణించారు. పుణెలోని సంస్థ కార్యాలయంలో విధుల్లో ఉండగా అస్వస్థతకు గురైన ఆమెను తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. పని ఒత్తిడే ఆమె మరణానికి కారణమంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అన్నా సెబాస్టియన్ తల్లి అనితా ఇటీవల ఈవై ఇండియా హెడ్‌కు రాసిన లేఖ బయటకు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో ఇది కాస్తా చర్చనీయాంశమైంది. దీనిపై స్పందించిన కేంద్రం విచారణ జరుపుతామని హామీ ఇచ్చింది.

# ఆతీశీ ముందున్న సవాళ్లు ఇవే..!

- అసెంబ్లీ ఎన్నికలు ఆమెకు కత్తిమీద సాము
- ఎన్నికల్లో గెలిచేందుకు శ్రమించక తప్పదు
- ఆప్ కు ఆమే ఆశాజ్యోతి
- ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం ఓ సవాల్
- మౌలిక వసతుల మీద దృష్టి పెట్టాలి



అరవింద్ కేజ్రీవాల్ విడుదల.. రాజీనామా.. సీఎంగా ఆతిశీ పేరు ప్రకటన.. ఆపై ప్రమాణ స్వీకారం.. ఇలా కొద్ది కాలంలోనే దిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇక దేశ రాజధానికి అసెంబ్లీ ఎన్నికలే తరువాయి. కేజ్రీవాల్ సహా పలువురు నేతలపై అవినీతి ఆరోపణల కారణంగా రానున్న ఎన్నికలు ఆప్‌నకు కత్తి మీద సాములా మారతాయనడంలో అతిశయోక్తి లేదు. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు శ్రమించాల్సిందే.

ప్రజలకు మళ్లీ నమ్మకం బలపడాలంటే.. ఆప్‌నకు ఉన్న ఆశాజ్యోతి ఆతిశీ. కేజ్రీవాల్ ఇటీవల కొంతకాలం పాటు జైలుకు పరిమితమైన నేపథ్యంలో.. పెండింగ్‌లో ఉన్న పథకాలను పూర్తి చేయడంతో పాటు తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పనితీరు వేగవంతం చేయడంతో పాటు ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలను మళ్లీ పట్టాలెక్కించాలంటే ఆమె నిర్విరామంగా, శక్తివంచన లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. ఇచ్చిన హామీలను వేగంగా నెరవేర్చడం.. ప్రజలకు మరింత చేరువైతేనే ఆప్ గెలుపు దిశగా దూసుకుపోగలదని విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికలకు కొద్ది నెలల సమయం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆతిశీ ముందున్న సవాళ్లివే..

మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్.. ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. దీంతో ఆప్ ప్రభుత్వానికి నిధుల కొరత ఏర్పడింది. దీనివల్ల రోడ్లు, నీటి సరఫరా, మురుగు కాలువలు, ఔషధాలు, మౌలిక సదుపాయాలు సహా మరికొన్ని సమస్యలను పరిష్కరించడం ఇబ్బందిగా మారింది. వీటిపై సీఎం ఆతిశీ ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంది.

'సీఎం మహిళా సమ్మాన్ యోజన' కింద అర్హులైన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ. వెయ్యి గౌరవ వేతనం అందిస్తామనే వాగ్దానాన్ని అమలు చేయాల్సి ఉంది. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల ముందు వీటితో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించాలి.

పార్టీతో చర్చించి మంత్రులకు శాఖలు కేటాయించడం తక్షణ కర్తవ్యం. గ్రూప్ ఏ పోస్టింగ్‌ల కోసం నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీతో కీలక సమావేశం నిర్వహించడం. సేవా పథకం డోర్‌స్టెప్ డెలివరీ పథకాన్ని పునఃప్రారంభించడం. దిల్లీ ఈవీ పాలసీ 2.0, సోలార్ పాలసీలను ఆమోదించడం.

రోడ్లు, నీటి సరఫరా, కాలుష్యం, రాయితీ పంపిణీలతో పాటు అసంఘటిత రంగంలోని కార్మికులకు సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయడం. నగర అభివృద్ధి పనుల అనుమతుల కోసం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ఆప్ ప్రభుత్వం సత్సంబంధాలు నెలకొల్పడం

మరిన్ని మొహల్లా క్లినిక్‌లు, ఆస్పత్రులు, పాఠశాలలు, ఫ్లైఓవర్‌ల ప్రారంభోత్సవాలు చేయాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఈ పెండింగ్ పనులు వారంలోగా కార్యరూపం దాలుస్తాయని తెలుస్తోంది.

ఆప్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఆమె నిర్విరామంగా శ్రమించాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మిగిలి ఉన్న కొన్ని నెలల్లోనే ఈ హామీలను నెరవేర్చడం ఆతిశీకి పెద్ద సవాలే.

# 28న రాష్ట్రానికి రాష్ట్రపతి ముర్ము రాక

– ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్
– 28న నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవం



విశాలభారతి, స్టేట్ బ్యూరో;

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28న తెలంగాణలో ఒకరోజు పర్యటనకు వస్తున్నారు. ఆమె పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహోత్సవంలో ఆమె పాల్గొంటారని సీఎస్ వివరించారు. రాష్ట్రపతి రాక ఏర్పాట్లపై శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు,జీహెచ్ఎంసీ అధికారులతో చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖకు ఆదేశించారు. ఈ సమీక్షలో డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లడ్డూ కల్తీ తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది

- అపవిత్రం ప్రజల విశ్వాసానికి తూట్లు
- శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి ,స్టేట్ బ్యూరో:**



కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు.హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేప నూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

# బామ్మర్ది కోసం భారీ స్కామ్

- రూ. 8,888 కోట్ల కుంభకోణం
- రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథా చిత్రం
- మున్సిపల్ శాఖలో భారీ అవినీతి
- అమృత్ స్కీమ్ టెండర్లలో అవకతవకలు
- రేవంత్ బావమరిది కి అమృతం.. తెలంగాణ ప్రజలకు విషం
- బీజేపీ ఎంపీలు స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిదికి నిబంధనలకు విరుద్ధంగా భారీ కాంట్రాక్ట్ కట్టబెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి కథా చిత్రం నడుస్తోందని.. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రకటించారు రూ. 8,888 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. సిఎం ఆధీనంలో ఉన్న మున్సిపల్ శాఖలో భారీ అవినీతి జరిగిందని.. అమృత్ పథకం కింద తాగునీటి ప్రాజెక్టులు కోసం టెండర్లు పిలిచిన వ్యవహారంలో అంతా గూడు పుఠాణి జరిగిందన్నారు. రేవంత్ బావమరిది కి అమృతం..తెలంగాణ ప్రజలకి విషం పంచుతున్నారని అన్నారు.

ఆధారాలతో సహా కేంద్రానికి ఫిర్యాదు చేశామన్న కేటీఆర్

అన్ని ఆధారాలతోనే తాను ఆరోపణలు చేస్తున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. అమృత్ టెండర్లలో జరిగిన అవినీతిని నిరూపిస్తానన్నారు. ఇండియన్... హోమ్ పైప్ అనే సంస్థ ను అడ్డు పెట్టుకొని సిఎం బావమరిది సూదిని సృజన్ రెడ్డి కి భారీ కాంట్రాక్టు ను కట్ట బెట్టారు. దీనిపై నేను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కు పిర్యాదు చేశానని ప్రకటించారు. బామ్మర్ది కళ్ళల్లో ఆనందం కోసం రేవంత్ ఇంత భారీ కాంట్రాక్టు ను అప్పగించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిబ్రవరి లో టెండర్లు పిలిచారు. ఇంత భారీ ప్రాజెక్ట్ టెండర్లు ఎవరికి ఇచ్చారు అన్నది ఇన్నాళ్లు ఎందుకు చెప్పలేదని రేవంత్ ప్రశ్నించారు. ఈ విషయాలను ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారో చెప్పాలన్నారు.

కేంద్రం నిధులతోనే పథకం కేంద్రం విచారణ చేయించకపోతే కుమ్మక్కయినట్లే

అమృత్ పథకం కింద ఇచ్చిన టెండర్ల నిధులు కేంద్రానివన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని పథకం ఇది. దీనిపై కేంద్రమే విచారణ చేయించాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కు అయ్యాయి అన్న ఆరోపణలు నిజం అని భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , తెలంగాణ బీజేపీ ఎంపీలు దీనిపై మాట్లాడాలి. లేకపోతే మీ కుమ్మక్కు బయట బడినట్లేనన్నారు. ఇదొక్కటే కాదు...చాలా అవినీతి కథలు ఉన్నాయి. రోజుకొకటి బయట పెడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ అవినీతి నీ బయట పెడతామని.. అందులోనూ భారీ అవినీతి జరిగిందన్నారు.

**రోజుకో స్కాం బయట పెడతామన్న కేటీఆర్**

రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన టీహెచ్ సిటీ 4 బ్రదర్ సిటీ గా మారిపోయిందన్నారు. రేవంత్ రెడ్డికి ఉన్న నలుగురు సోదరుల గురించి కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తల్చుకుంటే ముఖ్యమంత్రి పదవి పోతుందన్నారు. కుటుంబ సభ్యులకి ప్రయోజనం కల్పిస్తే...ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద ముఖ్యమంత్రి పదవి పోతుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. ఇంతకు ముందు సోనియా గాంధీ, యెడ్యూరప్ప, పదవులు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు.

# కేటీఆర్.. దమ్ముంటే ఆధారాలు చూపించు

- నోటికొచ్చినట్టు వాగుతావా?
- ఆ సుజన్ రెడ్డి ఎవరు?
- మీ పార్టీ నేతకు అల్లుడు కాదా..!
- ముఖ్యమంత్రి మీద నోరు పారేసుకుంటావా?
- టెండర్ల విలువ రూ. 8,888 కోట్లు కాదు
- రూ. 3516 కోట్లు మాత్రమే..
- ఆరోపణలు తప్పు అయితే రిజైన్ చేస్తావా?
- నీ మీద పరువు నష్టం దావా వేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అమృత్ టెండర్లలో ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..'అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదు. రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ కేటీఆర్ అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ పై పరువు నష్టం దావా వేస్తాం. బీఎల్ఆర్, మెగా, గజా కంపెనీలకు ఆనాటి ప్రభుత్వం రూ. 3,516 కోట్ల అంచనా టెండర్లు 3.99 శాతం ఎక్కువకు 202223లో ఒప్పందం చేసుకుంది. ఆ మూడు టెండర్లు ఎక్సెస్ ఉన్నాయని మేం గుర్తించాం. నిబంధనలకు తగినట్టుగా రీకాల్ చేయాలని సీఎం ఆదేశించారు' అంటూ మంత్రి పొంగులేటి అన్నారు.

'కేటీఆర్ కు నేను ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నా.. మేం పిలిచిన టెండర్ల విలువ రూ. 8,888 కోట్లు కాదు. ఒకవేళ రూ. 8,888 కోట్లయితే, నేను రాజీనామా చేస్తా. ఆ టెండర్లు రూ. 3516 కోట్లు మాత్రమే అయితే.. నువ్వు రాజీనామా చేస్తావా కేటీఆర్? మీ ఎమ్మెల్యేలంతా కాదు.. మీరు ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తారా? శోధ కంపెనీకి చెందిన సుజన్ రెడ్డి, నాపై పోటీ చేసిన ఉపేందర్ రెడ్డి అల్లుడు. బీఆర్ఎస్ హయాంలో సుజన్ రెడ్డికి పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో పనులిచ్చారు. ట్యాక్సులతో కలుపుకుని టెండర్ల విలువ రూ. 8,888 కోట్లున్నా నేను రాజీనామా చేస్తా. లేదంటే.. కేటీఆర్ రాజీనామా చేయాలి. ట్విట్టర్ లో షో చేస్తే కాదు కేటీఆర్.. విమర్శ చేయడానికి ముందు కనీస ఆధారాలు చూపండి. నా ఛాలెంజ్ ను స్వీకరిస్తే రేపు ఉదయం ఏ సమయానికి రావాలో వస్తా. మీరు చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపండి. మీరు చెప్పింది నిజమైతే కరెక్ట్ ఫార్మాట్ లో నేను రాజీనామా చేస్తా. మీరు చెప్పింది తప్పయితే.. స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేయాలి.

ఒక్క రూపాయి కూడా అంచనాలు పెంచకుండా పాత రేట్లకే టెండర్ పిలిచాం. కొత్తగా టెండర్ దక్కించుకున్న ఓ కంపెనీ సుజన్ రెడ్డిదే.. కాకపోతే, ఆయన నా మీద పోటీ చేసిన ఉపేందర్ రెడ్డికి స్వయానా అల్లుడు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు - రంగారెడ్డిలో ప్యాకేజీ 7లో రూ. 2300 కోట్ల విలువైన టన్నెల్ వర్క్ లో రూ. 1100 కోట్లు విలువ చేసే వర్క్ ను ఆయన కంపెనీకి కట్టబెట్టారు. ప్రస్తుత మూడు టెండర్ల విలువ రూ. 3687 కోట్లు మాత్రమే. గత ప్రభుత్వం పిలిచిన టెంజర్ల కంటే తక్కువకే మా హయాంలో కన్ఫామ్ అయ్యాయి. విమర్శ చేయొచ్చు.. కానీ, అందులో పస ఉండాలి' అంటూ కేటీఆర్ కు పొంగులేటి సవాల్ విసిరారు. చూడాలి మరి.. మంత్రి సవాల్ పై కేటీఆర్ స్పందిస్తారా లేదా అనేది.

# పవన్ కల్యాణ్ .. ప్రాయశ్చిత్త దీక్ష

- 11 రోజులపాటు దీక్షలోనే..
- తిరుమల లడ్డు జంతు అవశేషాలతో మాలిన్యం
- గత పాలకుల పాపాలను ప్రక్షాళన చేసే శక్తి ఇవ్వు దేవా
- ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్ట్

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్,:**



అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందని ఎక్స్(ట్విట్టర్) వేదికగా పవన్ కల్యాణ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. జంతు అవశేషాలతో మాలిన్యమైందని ఆయన వ్యాఖ్యానించారు. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరన్నారు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకమన్నారు. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు వికలమైందన్నారు. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే తన దృష్టికి రాకపోవడం బాధించిందన్నారు. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాలసిందేనన్నారు. అందులో భాగంగా ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

22 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతానన్నారు. 11 రోజులపాటు దీక్ష కొనసాగించి అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటానన్నారు. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమ'ని వేడుకుంటానన్నారు. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధేమిటంటే తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోందని అనుమానించారు. కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందన్నారు. ఇక లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసిందన్నారు. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



## చిలుక మధును అభినందించిన మంత్రులు తుమ్మల,దుద్దిళ్ల

**తుర్కయంజాల్, విశాలభారతి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరచారి, డైరెక్టర్లు కలిశారు. ఈ సందర్భంగా చిలుక మధును మంత్రులు అభినందించారు. తమ నియామకానికి సహకరించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు నూతన సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పదవులను బాధ్యతగా భావిస్తామన్నారు. మార్కెట్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్‌రెడ్డి యాదిరెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, మార్కెట్ యార్డు నూతన డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, వెంకట్ గుప్తా, మచ్చేందర్, రఘుపతిరెడ్డి, గణేష్‌నాయక్, నరసింహ, బండి మధుసూదన్‌రావు, నవరాజ్, గోవర్దన్‌రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు







## భారత సమ్మిళితాభివృద్ధికి మన వంతు చేయూతనిద్దాం

- కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ వార్షిక కోలాక్వీలో అభిప్రాయపడ్డ వక్తలు

**పటాన్‌చెరు,విశాలభారతి:** భారతదేశం కోసం సమగ్ర విధానాలను రూపొందించి, దేశ సమ్మిళితాభివృద్ధికి మనవంతు చేయూతనిద్దామని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ద్వైవార్షిక కొలాక్వీలో భాగంగా శనివారం 'భారతదేశం కోసం సమగ్ర విధానాలు' అనే అంశంపై ముఖాముఖి చర్చలను నిర్వహించింది.ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలకు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర నిపుణులు, ఉన్నతాధికారులు పాల్గొని. ఆయా అంశాలపై తనదైన శైలిలో పరిష్కార మార్గాలు చూపడంతో పాటు పలు సూచనలు చేశారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ పాలసీలో మహిళలు, ఆర్థిక రంగ భవిష్యత్తు, డిజిటల్ పాలన, వాతావరణ మార్పులు, పర్యావరణసామాజిక పాలన అనే అంశాలు కౌటిల్యా పబ్లిక్ పాలసీ విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. ఆ తరువాత ఆయా ప్రత్యేక అంశాలపై విడివిడి ముఖాముఖి చర్చలు (ప్యానెల్ డిస్కషన్స్) నిర్వహించారు.ఆర్థిక రంగ భవిష్యత్తుపై నిర్వహించిన చర్చలో డాక్టర్ రతిన్ రాయ్, చేజ్ ఇండియా ఉపాధ్యక్షుడు కౌశల్ మహన్, ఐఆర్‌ఎస్ పూర్వ అధికారి పర్మిలా చావలీ పాల్గొన్నారు. పబ్లిక్ పాలసీలో మహిళలు అనే అంశంపై వీ వాబ్ అసోసియేట్ డైరెక్టర్ శాంతలా వీగాస్, తెలంగాణ ప్రభుత్వ పూర్వ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత, హెర్టీ స్కూల్ ప్రొఫెసర్ డాక్టర్ ముజుహీద్ షేక్ పాల్గొన్నారు. డిజిటల్ గవర్నెన్స్ చర్చలో రేజర్ పే ఇండియా డైరెక్టర్ శరణ్య గోపీనాథ్, డెలాయిట్ సీఐవో సుదీర్ఘ నీరసినేని, నాస్కామ్ ఫౌండేషన్ డైరెక్టర్ విక్రమ్ పాటిల్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌ఐఏఎస్ పాల్గొన్నారు. వాతావరణ మార్పులపై జరిగిన చర్చలో అశోక్ లేలాండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ అలోక్ వర్మ, సంబోధి డిప్యూటీ ఉపాధ్యక్షుడు అభిషేక్ శర్మ, గ్రాంట్ థార్న్ టన్ భారత్ ఎల్ఎల్ పీ డైరెక్టర్ మోహన్ కుమార్ పాల్గొన్నారు. అప్పటికే ఆయా అంశాలపై పత్ర సమర్పణ చేసిన విద్యార్థులు నిపుణుల అభిప్రాయాలను ఆసాంతం ఆలకించడంతో పాటు సలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.కౌటిల్యా స్కూల్ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, , పలువురు ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ ఒకరోజు ప్రత్యేక చర్చాగోష్ఠిని విజయవంతం చేశారు.



## బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ వాది, బడుగు, బలహీనవర్గాలకు స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ, వర్ధంతి సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట అధ్యక్షుడు సలీం పాషా, విజేఎస్ అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్, TDBSF రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ శ్రీనివాస్, యంఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈరెంటి విజయ్, బోనాల నగేష్, శేఖర్, రాపోలు వాసు, వర్కాల రవి, శ్రీనివాస్, క్రాంతి, వేణు, రమేష్ పాల్గొన్నారు. ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మూడు తరాలుగా చేసిన ఉద్యమం ప్రస్థానాన్ని కొనియాడారు. ఆయన వేసిన ఉద్యమ బాటలో ముమ్ముందు తరాలు పయనించాలని రాజునేత కోరారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం..ఆదర్శం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బాపూజీకి ఘన నివాళి

**పటాన్ చెరు,విశాలభారతి:** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంగణంలో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో బాపూజీ క్రియాశీలకంగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి గ్యాస్ పత్రాల పంపిణి

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా అభయహస్తంలో మహాలక్ష్మి పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి భారం పడకుండా, కాలుష్య రహిత వంటగ్యాస్ రూ.500లకు గ్యాస్ సిలిండర్ ని అందజేస్తుంది. ఈ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లకు ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు శనివారం అమనగల్లు మండలంలోని శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీలో డిల్లర్ కృష్ణ, గ్రామ కార్యదర్శి విజయ, కసిరెడ్డి నారాయణరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు సబ్సిడీ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహాలక్ష్మి పథకం ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారిక, బీపీఎల్ కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడం కోసం వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్లో పరిమితం చేయబడతాయని, లబ్దిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందన్నా రు. ఒకవేళ జమకాని లబ్ధిదారులు ఉన్నట్లయితే ప్రొసీడింగ్ పత్రాలలో ఉన్న ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి ఖాతాకు సబ్సిడీ అమౌంట్ను క్లియర్ చేసుకోవచ్చునన్నారు. ఈ సబ్సిడీ మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు లక్ష్మణ్, చంద్రు, హనుమంతు, గ్రామస్తులు దేవి, దోలి బుజ్జి, పద్మ, బామని, ఆంజనేయులు, లచ్చు, బాలు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుక మధుకు శుభాకాంక్షల వెల్లువ

**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణలోనే అతి పెద్ద మార్కెట్ అయిన గడ్డిఅన్నారం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మధును రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు కలిసి అభినందనలు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్ తదితరులు చిలుక మధుసూదన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి సత్కరించారు. మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి చిలుక మధు వన్నె తెస్తారని పలువురు నేతలు ఆకాంక్షించారు.





ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు శ్రీ సాయి హర హర రియల్ ఎస్టేట్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అప్పిడి యాదవ రెడ్డిగారి తండ్రి అప్పడి సోమిరెడ్డి గారు అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు, వీరి అంత్యక్రియలు వారి స్వగ్రామమైన దేవరుప్పల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో ఈరోజు ఉదయం 11 గంటలకు జరుపబడునని తెలియజేశారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం అధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణవాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి దుర్గయ్య, ఎంగలి బాలకృష్ణ, ఎంగలి రమేష్, అవ్వారి శివలింగం, అప్పం శీను, మామిడి శెట్టి రవి, ఎంగలి రమేష్, పున్న వెంకటేష్ శ్రీను, గుజ్జరి శీను, అప్పి, వాసు, దోర్నాల ఐశ్వరయ్య తదితరులు ఉన్నారు.



## పరిసరాలను శుభ్రం చేసిన మున్సిపల్ కమిషనర్

**బెల్లంపల్లి విశాల భారతి** బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు పరిసరాలను శుభ్రం చేసారు. స్వయంగా చీపురు చేతబట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వయంగా పార్కులోని పరిసరాలను శుభ్రం చేసి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన ఉండేది బీఆర్ఎస్ పార్టీయే

**ఆమనగల్లు,విశాలభారతి :** బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన.. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తుందని పలువురు నేతలు పేర్కొన్నారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు కదారి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గూడెపు మహేష్, మీడియా కో ఆర్డినేటర్ గా ఏరోళ్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ గ్రామ కమిటీలు అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, మండల అధ్యక్షులు కంబాల పరమేష్,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భావనపల్లి.ఆనంద్,మాజీ సర్పంచ్ గుదూరు లక్ష్మీనరసింహారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ వీరయ్య,గ్రామ రైతు కోఆర్డినేటర్,నరసింహ,డైరెక్టర్ లాయక్ అలి,మాజీ ఎంపిటిసి లచ్చిరం నాయక్,మాజీ వార్డు సభ్యులుమహేష్, రామచంద్రయ్య, పార్టీ నాయకులు లక్ష్మణ చారి, సిద్ది గారి వెంకటేష్,మహేష్ శ్రీకాంత్, ఈర్షద్, అంజి, జంగయ్య, తదితరులపాల్గొన్నారు



## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్

**కూకట్ పల్లి విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండప వద్ద శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు పెద్దయెత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 15 రోజులుగా ఇక్కడ ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు, మహిళలచే కుంకుమ పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారీ ఊరేగింపు అనంతరం గణేశుని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, మైఖేల్ ,అరవింద్ రెడ్డి, ఫణికుమార్, రేష్మ తదితరులు స్థానిక నాయకులు పనులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి

**ఆమనగల్లు, విశాలభారతి :** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి దామోదర్ రాజ నరసింహ ను శనివారం తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గుజ్జుల మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల మల్లేష్, చినుకుంట్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆ కార్యాలయానికి ఆయనే బాస్..?

- ఎంపీడీవో ఉంటే మేము ఉద్యోగాలు చేయము, తోటి ఉద్యోగుల ఆవేదన

**మణుగూరు, విశాలభారతి:** అది ఒక ప్రభుత్వ కార్యాలయంలో ఆయనే బాస్, బాస్ అనే అహంకారంతో ఎంపీడీవో శ్రీనివాసరావు కిందిస్థాయి ఉద్యోగులను అనేక రకాల వేధింపులు చేస్తున్నారని కార్యాలయ సూపర్డెంట్ శ్రీనివాస్ కుమార్, యు డి సి వేణుమాధవ్ సిబ్బంది రాఘవులు చెబుతున్నారు. పరిధికి మించి అవసర పనులు చేపించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అంతేగాక కార్యాలయం ఖర్చులు మొత్తం తమతోనే పెట్టిస్తున్నారని వాపోతున్నారు. అక్కడ ఉద్యోగం అంటేనే ఎంతో అసహనంగా ఉందని చెబుతున్నారు. ఎంపీడీవో పై విసుగుచెంది, ఆయన ఉంటే మేము ఉద్యోగాలు చేయలేమని తెగేసి చెబుతున్నారు. అవసరమైతే కార్యాలయం ముందు ధర్నాకు కూర్చుంటామంటున్నారు. ఎంపీడీవో గా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు కూడా కాలేదు కానీ తోటి ఉద్యోగులను మాత్రం అనేక రకాలుగా వేధిస్తున్నారని అంటున్నారు. సెలవులు పెట్టి ఒక్కరోజు దాటినా పదిరోజుల జీతం కట్ చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు టార్చర్ ఎక్కువైందని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మా డబ్బులు మాకు ఇప్పించి ఎంపిడిఓ శ్రీనివాసరావు టార్చర్ నుండి మమ్మల్ని కాపాడాలని తోటి ఉద్యోగులు జిల్లా కలెక్టర్ని వేడుకుంటున్నారు.



# కుడియ తండా అంగన్వాడి సెంటర్ నందు పోషణ మాసం

**మరిపెడ, విశాలభారతి:** మండలం స్టేజి తండా గ్రామపంచాయతీ కుడియ తండ అంగన్వాడి సెంటర్ నందు పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గర్భిణీల ఆహ్వానం బాలింతలు పిల్లల తల్లి దండ్రులు సమక్షంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అంగన్వాడీ టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి గర్భిణీలకు పిల్లల తల్లులకు భూషణ మాస కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.ఆకు కూరగాయలలో ఉండే విటమిన్ ల గురించి బాలికలకు వివరించడం తోపాటు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఇంటిదగ్గర పిల్లల తల్లి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి వ్యక్తిగత పరిశుభ్రతను తెలియపరచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి ,ఆశ ఎస్కే నసీమా, ఆయా లక్ష్మి, తల్లులు శ్రీదేవి ,జాటోతు నవ్య ,జాటోతు దేవి, భాస్కర్ ,లాలు, గర్భిణీ బిందు పిల్లలు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

**కరకగూడెం, విశాలభారతి:** మండలంలో బట్టుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం నాడు ఉదయం పిల్లల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్ ఆదేశాల ప్రకారం ప్రధానోపాధ్యాయుడు మోహన్ బాబు ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పనితీరు, ప్రదర్శనకు సంబంధించిన కలెక్టర్ ప్రోగ్రాంలో భాగంగా వర్క్ షీట్స్ పాఠశాలలో విద్యార్థుల చేత ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా విద్యార్థుల చేత చిత్రలేఖ ప్రదర్శన, పుస్తక పటన ప్రదర్శన, కథలు వంటివి విద్యార్థుల చేత చెప్పించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ముందు త్వరలో జరగబోయే ఎఫ్ ఎ, ఎఫ్ ఎల్ ఎన్ ప్రశ్న పత్రాలను వారి ముందు ప్రదర్శన చేశారు. పాఠశాలలోనే కాకుండా విద్యార్థులు తమ ఇంటి వద్ద కూడా వర్క్ షీట్స్ చేసే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. పాఠశాలకు కావలసిన స్కవేంజర్లను కూడా ఏర్పాటు చేసుకోవడం పాఠశాలకు శుభసూచకమని ఆయన అన్నారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండాలంటే వీరి పాత్ర కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రతినెల మూడో శనివారం జరుపుకోవాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సుమిత, అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు, విశాలభారతి:** పట్టణంలో జరగబోయే ఆలేరు మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహకార,చేనేత శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజాప్రతినిధులు, రైతులు,భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు ఏజాజ్, మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరాజు, మాజీ ఎంపీపీ అశోక్, చీర శ్రీశైలం ,మాజీ ఎంపీటీసీ అరె ప్రశాంత్ గౌడ్,కానుగు బాలరాజు గౌడ్, బండ్రు జహంగీర్, కర్రే అజయ్ కుమార్, పర్రె నరేష్, బండపల్లి మహేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





# మహనీయుల వారసులకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు

- మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం ఇవ్వడమే నిదర్శనం
- చాకలి ఎల్లమ్మ ముని మనవరాలు శ్వేత

**పటాన్ చెరు,విశాలభారతి:** మహనీయులకు గౌరవం, మహనీయుల వారసులకు గుర్తింపు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మహిళా కమిషన్ సభ్యురాలు, చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత అన్నారు. శనివారం శ్వేత కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజును చిట్కుల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. చిట్కుల్ గ్రామంలోని చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి నీలం మధుతో కలిసి శ్వేత పూలమాలలు వేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. నీలం మధు భారీ ఎత్తున ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా హాజరై వేలాది జనం సమక్షంలో విగ్రహాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం తన జీవితంలో మర్చిపోలేని ఘటన అని తెలిపారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలోని కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంతో పాటు ఆమె మునిమనుమరాలు శ్వేతకి మహిళా కమిషన్ సభ్యురాలుగా అవకాశం ఇవ్వడం పట్ల నీలం మధు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు, మహనీయుల కుటుంబాలను గుర్తిస్తూ పదవుల్లో పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, చాకలి వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వి నారాయణరెడ్డి, వెంకటేశ్, మురళీ, ఆంజనేయులు, చాకలి సత్యా నారాయణ, చాకలి కృష్ణ, చాకలి నర్సింలు, చాకలి సురేష్, రజక సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీకి నీలం మధు నివాళి..**

కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి కాంగ్రెస్ పార్టీ నేత నీలం మధు ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులని కొనియాడారు. నేటి యువత బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

**తొర్రూరు, విశాలభారతి:** అక్రమంగా తరలిస్తున్న కలపను అటవీశాఖ అధికారులు శనివారం మండల పరిధిలో పట్టుకున్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ శివారు లో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను ఎఫ్ ఆర్ ఓ రేణుక ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అక్రమ కలప తరలింపు పై విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది బృందాలుగా విడివడి తనిఖీలు చేపట్టారు. కేసముద్రం నుంచి వరంగల్ వైపుగా వెళ్తున్న మామిడి కలప తో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెంబడించి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. 60 వేల విలువచేసే 12 టన్నుల మామిడి దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. డ్రైవర్ సుభాన్ పై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో డిఆర్ఓ సక్రాం, బీట్ ఆఫీసర్ కొట్టం జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**పాలకుర్తి, విశాలభారతి:** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు చేనేత సంఘం సహకార చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు మేడారపు సుధాకర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ తన వంతు పాత్ర పోషించారని అన్నారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో లక్ష్మణ్ బాపూజీ క్రియాశీల పాత్ర పోషించారని కొనియాడారు. హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న జలదృశ్యంలోని తన భూమిని తెలంగాణ ఉద్యమం కోసం తృణప్రాయంగా వదిలిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఐఐహెచ్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, ఇందుకు కారణమైన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ బాధ్యులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో యాదేచ్ఛగా బహుళ అంతస్థుల నిర్మాణాలు

- ఏజెన్సీ చట్టాలు అమలు చేయని అధికారులు
- జేఏసీ కో కన్వీనర్ వజ్జ నరసింహారావు



**కరకగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో ఏజెన్సీ చట్టలకు విరుద్ధంగా గిరిజనేతరులు భూ క్రయ విక్రయలు జరుపుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగిస్తున్న గిరిజనేతరులు ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరేఎత్తినట్టు చూస్తున్న అధికారులు ఏజెన్సీ చట్టాలు 1/59, 1/70 యాక్ట్,ఎల్ టీ ఆర్ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు పూర్తిగా నిర్మూలించాలి కానీ అవి ఏమి పట్టనట్టు చూస్తున్న అధికారులు. మండలలోని సమత్ భట్టుపల్లి రెవిన్యూ పరిధిలో 770 సర్వే నెం. లో సుమారు 500 ఎకరాలు పైచిలుకు భూములు ఉన్నాయి. అందులో సుమారుగా 300 ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపించారు. గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నటువంటి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భూములు ప్రభుత్వ అధీనంలో ఉన్నట్టుగా ప్రభుత్వ సూచికలను ఏర్పాటు చేయాలనీ, అలాగే భట్టుపల్లి రెవిన్యూ లో గల సర్వే నెం.9 లో 1 ఎకరం 03 కుంటల ప్రభుత్వ భూమిని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) కరకగూడెం కి అప్పగించి ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.



# తెగిన రోడ్డు అవస్థలు పడుతున్న రైతులు

**నూతనకల్, విశాలభారతి:** మాచనపల్లిపెదనేమిల ప్రధాన రహదారి గత వర్షానికి వచ్చిన వరదల ములంగా తేగిపోయాయి. ఇప్పటి వరకు ఆధికారులు ఏవ్వరు పట్టించుకోపోవడం తో మాచనపల్లి గ్రామ రైతుల పంట పోలాలు అవతలి వైపు ఉండటం పశువులను, మేకలను, గొర్రెల ను తోలుకపోవాడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు .పంట పోలాలకు వేసే పిండి కట్టలను అటు వైపుగా తీసుకపోవాడానికి బరువులు మోయ లేక కింద పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అధికారులు వేంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# మహిళలు మార్పుకు ప్రధాన పాత్రధారులు కావాలి

- గవర్నర్
- ఓయూలో ఘనంగా అల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరేన్స్
- భారీగా పాల్గొన్న మహిళ ప్రతినిధులు






**సికింద్రాబాద్, విశాలభారతి:** మహిళలు మార్పుకు ప్రధాన పాత్రధారులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవా శర్మ అన్నారు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఠాగూర్ ఆడిటోరియంలో "ఆల్ ఇండియా ఉమెన్ అకాడెమిషన్స్ కాన్ఫరెన్స్" "ఎన్విజనింగ్ న్యూ భారత్" అనే థీమ్‌తో, అఖిల్ భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ (ABRSM) మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసర్చ్ (ICSSR) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవా శర్మ మాట్లాడుతూ. మహిళలను మద్దతు ఇవ్వడం అనేది ఫెమినిస్ట్ దృక్పథాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇది భారతీయ సాంస్కృతిక విలువలకు అనుగుణంగా ఉంటుందన్నారు. మార్పు కోసం ఎదురు చూడకుండా, మహిళలు స్వయంగా మార్పుకు ప్రధాన పాత్రధారులు కావాలని ఆయన సూచించారు. భారతీయ సంగీతం మరియు సాంస్కృతిక అభివ్యక్తులు లోతైన స్వదేశీ ఆలోచనలను ప్రతిబింబిస్తాయని, కొత్తదనాన్ని వెతకడం కంటే సంప్రదాయ ఆలోచనలను పునర్నిర్మించడం, పునరుద్ధరించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధా మూర్తి మాట్లాడుతూ. పురాణాలలో మహిళలు సమాజానికి విలువలను అందించడంలో కీలక పాత్ర పోషించారనే విషయాన్ని గుర్తు చేశారు. మహిళలు విమర్శించకుండా ప్రశ్నించాలనీ, వారికి మార్గనిర్దేశం చేయడం తప్ప, నియంత్రించకూడదని తెలిపారు. మార్పు కోసం ఎదురు చూడకుండా, మార్పుకు వారు స్వయంగా మారాలని సూచించారు. సవాళ్లను ఎదుర్కొనడం, కఠిన పరిస్థితులను అధిగమించడం, విద్యార్థులకు వీటి విలువలు నేర్పించడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విద్య లింగ భేదరహితమని, ఇతరులతో కాకుండా మనతో మనం పోటీపడటమే ముక్కువగా ఉండాలని తెలిపారు. భారతీయ సంస్కృతి "వసుధైవ కుటుంబకం" మరియు "లోకహితం" కి ప్రాధాన్యతనిస్తూ, ఉపాధ్యాయులు మార్పును తీసుకురావడానికి తమ శక్తిని ఉపయోగించాలని సూచించారు.మన దేశం, సంస్కృతిపై గౌరవం, మన మూలాలను అర్థం చేసుకోవడం మన పాత్రను తీర్చిదిద్దుతుందని ఆమె అన్నారు.ABRSM నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళా విద్యావేత్తలు, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని ప్రస్తావించారు. వీరి ప్రభావం తరగతి గదికి పరిమితం కాకుండా భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో, సమాజ అభివృద్ధికి సహకరించడంలో కూడా ఉందన్నారు. "న్యూ భారత్" కోసం నిర్వహించిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో ఉపాధ్యాయుల అద్భుతమైన స్పందన పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఉత్సాహం విద్యా అభివృద్ధి మరియు మహిళా సాధికారతపై సమిష్టి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఉపాధ్యాయులు పరస్పరం ఆలోచనలు పంచుకోవడం, ఒకరిని ఒకరు ప్రేరేపించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ICSSR మరియు STC డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి ఈ సదస్సు మహిళా ఉపాధ్యాయులను శక్తివంతం చేయడంలో కీలకంగా ఉందని ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల నెట్వర్క్‌ను బలోపేతం చేయడం, సహకారం, మద్దతు, మరియు వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఈ ప్రయత్నం ముఖ్యమని ఆయన అన్నారు.జేఎన్యు వైస్ చాన్సలర్ ప్రొ. శాంతిశ్రీ పండిట్, అభివృద్ధిలో మహిళా నాయకత్వం కీలకమని, పురుషుల కంటే సమావేశ మందిరంలో ఎక్కువ మంది మహిళలు ఉండటం వారి పెరుగుతున్న ప్రభావానికి సంకేతమని చెప్పారు. ఈ మార్పు సమాజంలో సానుకూల మార్పును ప్రతిబింబిస్తుందని, మహిళలు మరింతగా నాయకత్వ భూమికలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. NHRC చైర్‌పర్సన్ విజయభారతి మహిళలను రక్షించడంలో మరియు శక్తివంతం చేయడంలో కమిషన్ పాత్రను చర్చించారు. సవాళ్లను అధిగమించడంతో పాటు, హక్కులు కోల్పోయిన వ్యక్తులందరికీ న్యాయం అందించడంలో కమిషన్ కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. అదనంగా, వివిధ శాఖలు మరియు రంగాలలో సహకారం పెంపొందించడానికి NHRC మహిళల కోసం అనేక శిక్షణా కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఐఏఎస్ దేవసేన మహిళా సాధికారత అవసరాన్ని ప్రస్తావించి, పురుషుల దృక్పథంలో మార్పు అవసరమని సూచించారు. మహిళల దుస్తులపై వ్యాఖ్యలు చేయడం ఆపి, ఇంటిలో మరియు పని ప్రదేశంలో వారికి మరింత స్వేచ్ఛను ఇవ్వాలని సూచించారు.ప్రొఫెసర్ కిషన్ వోట్స్ ఆఫ్ థాంక్స్ తెలిపారు. కార్యక్రమంలో ప్రో.కవిత దేవి తో పాటుగా దేశవ్యాప్తంగా మహిళలు భారీగా తరలివచ్చారు.



## ఆయుష్ ఆయుర్వేదిక్ వృద్ధాప్య వైద్య శిబిరం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ శాదిఖాన నందు ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు రక్తపోటు షుగర్ కీళ్ల నొప్పులు నడుము నొప్పి అర్షమొలలు మోకాళ్ల నొప్పులు కంటి సంబంధిత సమస్యలు నివారణ కొరకు రోగనిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి తదనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచి కార్యక్రమం వృద్ధులందరు సద్వి సద్వినియోగపర్చుకోవాలని ఆరోగ్యమైన జీవితాన్ని పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ బాబా షరీఫ్,సీనియర్ సిటిజన్ మండల శాఖ అధ్యక్షులు కానుగుల వెంకటయ్య, షాదిఖాన చైర్మన్ ఎండి ఖలీల్, వైద్య బృందం ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నల్లి యునోని వృద్ధులు పాల్గొన్నారు.

## తీవ్ర పని ఒత్తిడిలో అగ్రికల్చర్ ఏఈవోలు

- **రెగ్యులర్ విధులతో పాటు అదనపు పనులతో మరింత పని భారం**

**ఆర్మూర్, విశాల భారతి :** నిజామాబాద్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఏ ఈ ఓ) లు పని భారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏఈవోలుగా విధుల్లో చేరిన సదరు వ్యవసాయ విస్తీర్ణాధికారులు గత ఏడేళ్లుగా చెబుతున్న తమ సమస్యలు పట్టించుకునే నాధులు కరువయ్యారని, నానాటికి పని భారం తీవ్రంగా పెరగడంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నామని క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే వ్యవసాయ విస్తీర్ణాధికారులు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్న సమస్యలను పట్టించుకోవడం లేదన్న ఆవేదనతో తీవ్రమైన పని భారంతో మా డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లాలోని వ్యవసాయ విస్తీర్ణాధికారులు శనివారం జిల్లా వ్యవసాయ అధికారి జెడిఎ వాజిద్ హుస్సేన్ కు వినతిపత్రం అందించారు. తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఏ ఈ ఓ లు క్లస్టర్ గా చూసే ప్రతి గ్రామానికి ఒక విలేజ్ కు ఒకరి చొప్పున విలేజ్ అసిస్టెంట్ ను నియమించాలనే ప్రధాన డిమాండ్ ను వారు జిల్లా అధికారికి వివరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని జిల్లాలోని ఏఈవోలు కోరారు. గ్రామానికి ఒక విలేజ్ అసిస్టెంట్ చొప్పున నియమించాలంటూ ఏఈవోల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని రాష్ట్ర వ్యవసాయ విస్తీర్ణాధికారుల జేఏసీ పిలుపుమేరకు జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ కు వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నిజామాబాద్ జిల్లాలోని ఏఈవోలు శనివారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ వ్యయ ప్రయాసాల కూర్చి విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఏఈఓల సమస్యలను పరిష్కరించడంలో వ్యవసాయ ఉన్నతా ధికారులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏ ఈ వో లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సరాసరిగా ఐదు ఆరు గ్రామాలకు ఒక క్లస్టర్ గా తీసుకొని ఆ క్లస్టర్ కు ఒక ఏఈఓ ను నియమించి సుమారు 8500 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈఓ మాత్రమే వ్యవసాయ శాఖలో ఉండడంతో ఆ వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఒక్కో క్లస్టర్ నియమించిన ఏఈవోలు వారి పరిధిలోని రైతు భరోసా (రైతు బంధు), రైతు బీమా, పీఎం కిసాన్, పంటల నమోదు, పంట నష్టం సర్వేలు, రైతు నేస్తం కార్యక్రమాలు, పంటల కొనుగోలు కేంద్రాల పరిశీలన, పంటల కోత ప్రయోగాలు, రైతులకు అవగాహన సదస్సులు, రైతు వేదికల నిర్వహణ తదితర వ్యవసాయ శాఖ రెగ్యులర్ పనులతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అమలు పరిచేందుకు గ్రామాల ప్రత్యేక అధికారులుగా కూడా ఏఈవోలు తలకు మించిన భారాన్ని మోస్తూ సేవలు అందిస్తున్న ఇంకా మరింత పని ఒత్తిడి కల్పించేలా ప్రభుత్వం ఆదేశాలు ఉండడంతో అనారోగ్యం వారిన పడుతున్నామని నిజామాబాద్ జిల్లాలోని వ్యవసాయ శాఖలోని ఏఈవోలు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకే చేస్తున్న పనులతో తీవ్ర పనిభారం వల్ల మానసిక ఇబ్బందులకు గురై తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని ఏ ఈ ఓ లు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. పంటల డిజిటల్ సర్వే చేయడం అంటే ఒక్కో వ్యవసాయ అధికారి సర్వే నంబర్ వారీగా రైతుల పంట పొలాలకు వెళ్లడం చాలా ఇబ్బందితో కూడుకున్న విషయమని.. ముఖ్యంగా మహిళ ఏఈఓ లు గ్రామాల్లో రైతులతో సర్వే నంబర్ వారీగా వారి పంట పొలాలకు వెళ్లి రైతుల పంటల వివరాలను డిజిటల్ సర్వే చేయడం తలకు మించిన భారం కానుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి ఒక విలేజ్ అసిస్టెంట్ ను తప్పకుండా నియమించాలని వారు కోరారు. ఈ విషయమై రాష్ట్రంలోని వ్యవసాయ శాఖ ఏఈఓ జేఏసీ నాయకులతో చర్చించి వారి సమస్యలు తీర్చడంతోపాటు గ్రామానికి ఒక విలేజ్ అసిస్టెంట్ ను నియమించడం పై ఈనెల 26వ తేదీ లోగా ఒక స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుంచి రావాలని ఈ విషయాన్ని జెడిఏకు వివరించారు. లేనిపక్షంలో ఈ నెల 27 నుంచి నిజామాబాద్ జిల్లాలోని ఏఈఓ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఈఓ లందరం సమ్మె చేయనున్నట్లు నిజామాబాద్ జిల్లాలోని ఏఈఓ లు అందరూ వివరించారు.





## ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కు నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలి

- **పంతంగి వీరస్వామి గౌడ్**

**సూర్యాపేట, విశాల భారతి** ఎకరంలోపు ఉన్న భూములకు నాలా కన్వర్షన్ మీదనే రిజిస్ట్రేషన్లు చేసేలా ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీర స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎకరం లోపు ఉన్న భూములను నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేస్తే ఎంతోమందికి ఉపయోగముంటుందని చెప్పారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ యాప్ ను తీసేశారని, అలా తీయడం వల్ల సర్టిఫై కాపీలు ఆన్లైన్లో రావట్లేదని,అవి బ్యాంకు లోన్ గాని వ్యక్తిగత పనులకు గాని అవసరం ఉంటదని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, పది వేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కులు ఐటీ హబ్ రంగాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అధికారులు స్పందించి, ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వస్తువులు లేక నిత్యం కార్యాలయం పనుల మీద వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం కృష్ణానగర్ లో గతంలోనే 8 గుంటల స్థలాన్ని గుర్తించారని ,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వస్తువులు కల్పించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. కార్యాలయాల్లో సిబ్బంది ని పెంచి ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ ఉపాధ్యక్షుడు, పట్టణ గౌరవ సలదారుడు మండాది గోపాల్ రెడ్డి, బానోతు జానీ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ గడ్డను ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలి

**పాలకుర్తి, విశాలభారతి:** ఎల్లమ్మ గడ్డ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. శనివారం ఎల్లమ్మ గడ్డ తండా, బాబు నగర్ తండా వాసులు ఎంపీడీవో రాములు, తహసీల్దార్ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఒకప్పుడు ఎల్లమ్మ గడ్డ తండా, బాబు నగర్ తండాలు బొమ్మెర గ్రామపంచాయతీలో భాగమై ఉండేవని, కానీ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో తమ గ్రామాలను అయ్యంగారి పల్లి గ్రామ పంచాయతీలో విలీనం చేసిందని అన్నారు. బమ్మెర గ్రామంతో భౌగోళికమైన, మానసికమైన అవినావ భావ సంబంధం ఉండేదన్నారు. కానీ విలీనంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విలీనం వల్ల గ్రామపంచాయతీగా అయ్యంగారి పల్లి, రెవెన్యూ గ్రామంగా బొమ్మెర ఉన్నాయని, దీంతో విద్యా ఉద్యోగ పరమైన విషయాల్లో తీవ్ర నష్టం జరుగుతొందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే తమ రెండు తండాలను కలిపి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని, లేనియెడల బొమ్మెర గ్రామపంచాయతీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో లునావత్ సునీల్, బానోత్ రమేష్, బొజ్జ, దిక్కు, సోమల, చిన్న రమేష్, శంకర్, దామోదర్, నునావత్ చిరంజీవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముల్కలపల్లి గణేష్ జన్మదిన వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** మాచనపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ముల్కలపల్లి గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కార్తీక్, బొల్లేపల్లి సాయికుమార్ గౌడ్, పాల్వాయి దిలీప్, మధు,గణేష్, సాయి మట్టిపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

- **లైవ్ స్టేట్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్**



**డోర్నకల్, విశాలభారతి:** మన నిధులు మన నియామకాలు మన నీళ్ళు అని ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో మాన ప్రాణాలు అడ్డు పెట్టీ తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొన్నది తెలంగాణ కాంట్రాక్టు కార్మికులు వారిని విస్మరించిన వెలమల ప్రభుత్వం, మనో భావాలను దెబ్బ తీస్తున్న రెడ్డి ప్రభుత్వం అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు.ఇవ్వాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో ఔట్ సోర్సింగ్ రక్కసి వచ్చి నిరుద్యోగ యువత ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకొని వారి యొక్క నిపుణత ను వారి శ్రమను ఇటు ప్రభుత్వ కనుసన్నలలో నడుస్తున్న విభాగాలు, అటు ప్రయివేటు రంగం లో నడుస్తున్న పరిశ్రమలు తెలంగాణ లో దోచుకుంటున్నాయి కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ము లో గత పదిహేను సంవ్సరాలుగా కనీస వేతన జి.ఓ ను ఇప్పటి వరకు తేవకపోవడం వీరి దోపిడీ కి నాంది అని తెలియచేసారు. ఇవ్వాలా కాంట్రాక్టు కార్మికులు గా ఎస్సీ లు ఎస్టి లు,బీసీ లు అత్యధికముగా ఈ విధముగా శ్రమ దోపిడి కి తెలంగాణ లో గురి అయి చాలి చాలని జీతాలతో కుటుంబాలను నడపలేక పిల్లలకు నాణ్యమయిన చదువులు చదివించలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. దీని ప్రభుత్వ పెద్దలు గమనించి త్వరిత గతిన పెండింగ్ లో ఉన్న జి. ఓ నువిడుదల చేయాలి అని లంబాడీల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది అని తెలియ చేసారు.చేయని యెడల ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో ఐక్య కార్య చరణను రూపొందిస్తాం అని తెలియచేసారు.

## ఆసియన్ ఎక్సలెన్స్ అవార్డుకు రవికుమార్ ఎంపిక



**చిగురుమామిడి, విశాల భారతి** ఆసియన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు గాను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన గంప రవికుమార్ ఎంపికయ్యారు. నవంబర్ 30న హర్యానాలో జరిగే కార్యక్రమంలో రవికుమార్ మాజీకేంద్ర మంత్రి మాణిశంకర్ ఐయర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. దేశంలో 30మందికి అవార్డులను ప్రకటించగా అందులో రవికుమార్ తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు. రవికుమార్ సిఏ విద్యను అభ్యసిస్తూనే 2014నుండి లెక్చరర్ స్థాయి నుండి హనుమకొండలోని శ్రీమేధావి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. రవికుమార్ పాఠశాల స్థాయిలో, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇన్సలబేర్గ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అంతర్జాతీయ కామర్స్ కోర్స్ లపై అవగాహన కల్పిస్తూ రవికుమార్ తనదైనా ముద్ర వేశారు. అటు రాజకీయ రంగంలో చురుగ్గా పాల్గొంటున్నందుకు తెలంగాణ రాష్ట్రం నుండి రవికుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం గర్వకారణం అని,ఎంపిక చేసిన జ్యూరీ కమిటీ సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంప రవికుమార్ ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బొమ్మనపల్లి గ్రామ ప్రజలతో పాటు, మండల ప్రజలు, హన్మకొండ శ్రీ మేధావి జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఇలాంటి అవార్డులు పొందాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- **ఇంటింటా మొక్కలు నాటుదాం ఊరంతా పచ్చదనం నింపుదాం**
- **పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి**



**బుర్గంపాడు, విశాలభారతి:** ఇంటింటా మొక్కలు నాటుదాం ఊరంతా పచ్చదనం నింపుదాం అని పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కృష్ణ సాగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణ చుట్టుప్రక్కల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వంలో జీవం మనుగడ సాధించిన ఏకైక ప్రదేశం మనభూమి, విశ్వంలో భూమి తను పుట్టడంతో పాటు అనేక జీవరాసులకు పుట్టుకనిచ్చింది అని అన్నారు. ఇలా మనకు పుట్టుకనిచ్చిన భూమినే మన చేష్టల ద్వారా పుట్టగతులు లేకుండా చేస్తున్నాం అభివృద్ధి పేరుతో మానవాళి అవసర నిమిత్తం నీటి ప్రాజెక్టులు, రోడ్డు విస్తరణ, పరిశ్రమల స్థాపన ఇలా అనేకం చేస్తూ వీటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్నామన్నారు. దీనివల్ల పర్యావరణ ముప్పు కాలుష్య రూపంలో ప్రపంచాన్ని మింగేస్తుంది పర్యావరణ ముప్పు అనే పదం పలకడానికి చిన్నగా ఉన్న దీని ప్రతిఫలం వినాశనం ఊహించనిది అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య, పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు కుర్రోడికి కేంద్ర కొలువు




**మణుగూరు, విశాలభారతి:** మండలంలోని బాపనకుంట గ్రామానికి చెందిన నీరుడు సాయికిరణ్ కష్టపడి చదివి కేంద్ర సిపిసిఎల్ కొలువు వరింపచేసుకున్నాడు. మూడు నెలల క్రితం జరిగిన ఈ పరీక్షలో ఎలక్ట్రికల్ గ్రూప్ నుండి దేశ వ్యాప్తంగా 4 పోస్టులకు గాను వేల మంది పాల్గొని పరీక్ష రాశారు.రెండు నెలల క్రితం వెలువడిన ఈ ఫలితాల్లో టాప్ 10 పేర్లను సీపీసియల్ విడుదుల చేసింది, ఈ ఫలితాల్లో మొదటి స్థానం సాయికిరణ్ దే కావడం విశేషం.కాగ గత నెల సిపిసియల్ సంస్థ ఈ 10 మందిని చెన్నై లో ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ఇంటర్వ్యూలో కూడా సత్తా చాటిన సాయికిరణ్ కి శుక్రవారం నాడు ఉద్యోగ ఎంపిక పత్రం రావడంతో కుటుంబ సభ్యులు,బంధువులు స్థానిక ప్రజలు శుభాకంక్షలు తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఈ యువకుడు తన తల్లి వెంకటలక్ష్మి సహకారం,మేనమామ ఏడుకొండలు ప్రోత్సాహంతో కేంద్రప్రభుత్వ ఉద్యోగం సాధించానని సాయికిరణ్ తెలిపాడు.



## ముమ్మరంగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వం

- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

**కొత్తగూడెం, విశాలభారతి:** కాంగ్రెస్ లోనే మహిళలకు గౌరవం మహిళా సాధికారత మహిళా చైతన్యము ఆర్థిక ప్రోత్సాహకాలు రాజకీయాలలో ఉన్నత పదవులు ఇచ్చి మహిళలను గౌరవిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. శనివారం వార్డుల వారీగా జరిగిన మహిళా కాంగ్రెస్ కార్యక్రమంలో దేవి ప్రసన్న మాట్లాడుతూ మన ప్రియతమ నేత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40 ఏళ్ల క్రితం మహిళా కాంగ్రెస్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళా సాధికారత కోసం మహిళా భద్రత కోసం మహిళా ఉన్నతి కోసమే కాకుండా ప్రజా సమస్యల కొరకు పోరాటం చేస్తున్నది మహిళా కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈనెల 15 న మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజు మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదును లాంఛనంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని ఆన్లైన్ చేయించుకుంటున్నారు ఆరోజు మొదలు 33 జిల్లాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సభ్యత్వ కార్యక్రమము ముమ్మరంగా కొనసాగుతుందని చెప్పారు. అన్ని వర్గాల మహిళలు మహిళా కాంగ్రెస్ సభ్యత్వాన్ని స్వీకరించి ఇంకా దీన్ని జయప్రదం చేయాలని మహిళ జిల్లా అధ్యక్షురాలుగా కోరుకుంటున్నాను అని తెలిపారు. జిల్లా కమిటీ బ్లాక్ మండల్ టౌన్ విలేజ్ కమిటీలు వారికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు.



## లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చాలి

- **శ్రీకొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి**

**ధర్పల్లి, విశాల భారతి** ధర్పల్లి మండలం కేంద్రంలోని పద్మశాలి సంఘం వద్ద శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పాము నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం కొండ లక్ష్మణ్ బాపూజీ రాజకీయంగా పదవిని త్యాగం చేసి తెలంగాణకు ఎంతో స్పూర్తిదాయకంగా నిలిచారని అలాగే పద్మశాలీలు కూడా రాజకీయంగా ఎదిగి లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు పాము నారాయణ,అంకం ఆనంద్,చిలుక రాజు, మహేందర్, దువ్వ భూమేష్, విష్ణుం దాస్, పురుషోత్తం, నారాయణ,గుండుక శంకర్, శ్రీనివాస్, స్వామి,నవీన్,సురేందర్ పాల్గొన్నారు



## ప్రజలకు హాని కలిగిస్తున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లిలో డివైడర్లపై కోనోకార్పస్ విషపూరితమైన చెట్లు ఉండటం వలన ప్రజలకు హాని కలుగుతుంది. ఈ చెట్లు వాతావరణాన్ని కలుషితం చేయడంతో పాటు వాతావరణం మార్పులకు కూడా కారణం అవుతున్నాయి. పలు దేశాలలో ఈ చెట్లను నిషేధించినట్లు సమాచారం. అందువల్ల బెల్లంపల్లి పట్టణంలో కూడా ఈ చెట్లను తొలగించాలని కోరుతూ కోనోకార్పస్ మొక్కల స్థానంలో ఏదైనా ఆక్సిజన్ అందించే వాతావరణ సహిత మొక్కలు నాటవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ కోట నరేష్, కమిటీ సభ్యుడు పి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# BNSS సెక్షన్ 359 ఏం చెబుతుంది...?



నూతన క్రిమినల్ చట్టాలు 01072024 నుండి అమల్లోకి వచ్చాయి. క్రితం ఉన్న మూడు క్రిమినల్ చట్టాలు రద్దు కావడం జరిగింది. BNS అంటే (I.P.C.,1872), BNSS అంటే (Cr.P.C.,1973), BSA అంటే ( I.E.A.,1872) అని అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో Cr.P.C. ప్రకారం సెక్షన్ 320 ఎలాంటి నేరాలు రాజీ పడవచ్చని వివరించింది. అయితే BNSS 2023 ప్రకారం సెక్షన్ 359 ఎలాంటి నేరాలు రాజీ పడవచ్చు అని వివరించింది. అవి సెక్షన్ 359(1) ప్రకారం కేసు పెట్టిన వ్యక్తితో ఈ క్రింది నేరాలను వారితో రాజీ చేసుకోవచ్చు అవి సెక్షన్ 84,115(2), 122(1), 122(2), 126(2),127(2)127(3),127(4),131,133,136,302,303(2),314,316(3),317(3),317(5),318(2),319(2),320,321,322,323,324(2),324(4),325,326(a),329(3),329(4),332(c),345(3),347(1),349,351(2),351(3),352,354,356(2), 356(3)356(4),357 ఈ సెక్షన్లకి సంబందించిన నేరాలను కేసు పెట్టిన వ్యక్తితో రాజీ చేసుకోవచ్చు. సెక్షన్ 359(2) ప్రకారం కోర్టు అనుమతి తీసుకొని కేసు పెట్టిన వ్యక్తితో రాజీ చేసుకోవచ్చు. అవి సెక్షన్ 79, 82(1),88,117(2), 125(a), 125(b), 135, 306,316(2), 316(4), 318(3), 318(4),356(2) ఈ నేరాలకు సంబంధించి రాజీ చేసుకోవాలంటే కోర్టు అనుమతి తీసుకోని రాజీ చేసుకోవాలి. 359(4)(b) ఒకవేళ రాజీ పద్ద క్రమంలో కేసు పెట్టిన వ్యక్తి చనిపోతే వారి వారసుల అనుమతితో రాజీ పడవచ్చని చెబుతుంది. ఒకవేళ రాజీ పడని సందర్భంలో శిక్ష పడితే అప్పీల్ కి వెళ్ళిన సందర్భంలో రాజీ చేసుకోవాలంటే అప్పెలేట్ కోర్టు అనుమతి తప్పనిసరి. రాజీ పడ్డ కేసులు నిర్దోషిగా ప్రకటించిన తీర్పుతో సమానం. సెక్షన్ 359 లో చెప్పిన సెక్షన్లు తప్ప మరే ఇతర నేరాలు కూడా రాజీకి ఆస్కారం లేదని 359 (9) చెబుతుంది. కాబట్టి ఈ నెల చివరి వారంలో జరిగే లోక్ అదాలత్ లో మీపై నమోదైన కేసులు రాజీ చేసుకోవచ్చా లేదా అని మీకు అందుబాటులో ఉన్న న్యాయవాదుల సహాయంతో తెలుసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజీ మార్గమే రాజ మార్గమని గుర్తించండి.

**వ్యాస రచన**
**రాచకొండ ప్రవీణ్ కుమార్**
**న్యాయవాది వరంగల్**
**9491369109**





# పెండింగులో ఉన్న పాల బిల్లులు చెల్లించాలంటూ పాడి రైతుల ధర్నా

**కల్వకుర్తి, విశాల భారతి** విజయ డైరీ ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న పాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పాడి రైతులు శనివారం కల్వకుర్తిలో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలంటూ నిరసన తెలిపారు. తెలంగాణ పాల రైతుల సంఘం నాయకుడు కిషోర్ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. విజయ డైరీ యాజమాన్యం పాడి రైతులకు బిల్లులు పెండింగ్ లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పాడియావుల పోషణతో పాటు కుటుంబ పోషణ భారమైంది అన్నారు. విజయ డైరీ యాజమాన్యం ఇప్పటికైనా పెండింగ్ లో వున్న పాల బిల్లులు తక్షణమే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లకు యాజమాన్యం దిగిరాకపోతే డిమాండ్ల సాధనకై ఆమరణ నిరాహార దీక్షకు కూడా దిగుతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాల రైతుల రాష్ట్ర నాయకుడు మనకోసం కిషోర్, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, కాజా పాషా, మల్లేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, కృష్ణయ్య, తోపాటు అనేకమంది రైతు నాయకులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

**పాలకీడు, విశాలభారతి:** మండలం పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు నేరేడుచర్ల మండలం పరిషత్ అభివృద్ధి అధికారి సోమసుందర్ రెడ్డికి, మండలం పంచాయతీ అధికారి హరి సింగ్ కి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మచ్చ నరసింహ మాట్లాడుతూ కార్యదరులపై పని భారం పెరగటంతో పాటు సొంతంగా డబ్బులు వెచ్చించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిర్వహించినాము. వాటికీ ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని మళ్ళీ పనులు చెయ్యడం వల్ల రోజు రోజుకి ఆర్థిక భారం పెరుగుతుందని గ్రామ సమస్యలతో తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదురకొంటున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బతుకమ్మ దసరా ఉత్సవాల నిర్వహణ కార్యదర్శులకు పెను భారంగా మారానున్నదని గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస రావు, నాగేశ్వరావు, హుస్సేన్, రమ, అరుణశ్రీ పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహంపై దాడి దుర్మార్గం

**భీమదేవరపల్లి, విశాల భారతి** అంబేద్కర్ విగ్రహం కుడి చేతి ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మండిపడ్డారు. శనివారం మండలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ .. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతనపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం కుడి చేతి ధ్వంసం చేయడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి నేటికీ 77 ఏళ్ళు పూర్తి చేసుకున్నా.. కుల వివక్షత, అంటరానితనం నేటికీ గ్రామాల్లో రాజ్యమేలతున్నదని మండిపడ్డారు. కులం, మతం, వర్గం ప్రాంతం తేడా లేకుండా భారతీయులందరూ సమానమే అని చాటిచెప్పిన మహనీయుడు.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి.. మహిళలు కూడా పురుషులతో సమానమే అని చాటి చెప్పిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడి విగ్రహం కుడి చేతి ని ధ్వంసం చేసిన దుండగలపై వెంటనే రాజద్రోహం.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని యెడల దళిత సంఘాలను కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదుగుల సంపత్, వేముల జగదీష్, జయపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# లచ్చమ్మ భౌతిక దేహానికి శ్రీరాములు నివాళులు

- **ఆర్థిక సాయం అందజేత**

**దేవరుప్పుల విశాల భారతి** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, చిన్న మడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముసిగుంపుల సమ్మయ్య తల్లి ముసి గుంపుల లచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు శనివారం వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగ దశరథ, ముసిగుంపుల నరేష్, పర్వతాలు, ఎస్సిసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బోనగిరి యాగస్వామి, రెడ్డిరాజుల రమేష్, యూత్ నాయకులు పులిగిల్ల వెంకన్న, దావేర అనిల్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి. ఉమేష్, నున్నవత్ నర్సింహా, సోషల్ మీడియా లోడంగి అశోక్, మాసంపల్లి సాత్విక్, తదితరులున్నారు.



# నవ సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు

- **ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**శాలిగౌరారం, విశాలభారతి:** విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలో పనిచేస్తూ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందుకున్న 18 మంది ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నవ సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కోసం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. సామాజిక రుక్మధులను రూపుమాపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి నాగయ్య, తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు అన్నెబొయిన సుధాకర్, పాదురి శంకర్ రెడ్డి, దండ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్పవ్యక్తి లక్ష్మణ్ బాపూజీ

- **ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి**

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పన్నెండవ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం డా. ఎదులాపురం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడని, తెలంగాణ కొరకు మంత్రి పదవిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊస కోయిల, ప్రకాష్, పల్ల ప్రమోదు, సుగుణాకర్, మూల రాము, పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**దేవరప్పుల విశాల భారతి** జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశం ప్రకారం గవర్నమెంట్ మెటర్నిటి పరిధిలోని పలు ఏరియాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పటల్ వైద్య అధికారి ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే శనివారం నీర్మాల గ్రామంలో సీజనల్ వ్యాధుల జలుబు, బిపి, షుగర్, జ్వరం, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, వైరస్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ త్రాగునీటిని వేడి చేసి, చల్లార్చి వడపోసుకుని తాగాలని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరంలో జరిగిన, నీర్మాల గ్రామంలో వైద్య శిబిరంలో సుమారు 110 మంది ప్రజలకు చికిత్స, మందులు అందించారు. మండలంలో జరుగుతున్న శిబిరాలలో ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి జెస్సిక, ఏఎన్ఎం సుజాత, కవిత, ఆశాలు దాసగాని. పద్మ, శారద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 28న రాష్ట్రానికి రాష్ట్రపతి ముర్ము రాక

**మొదటిపేజీ తరువాయి**

సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహోత్సవంలో ఆమె పాల్గొంటారని సీఎస్ వివరించారు. రాష్ట్రపతి రాక ఏర్పాట్లపై శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖకు ఆదేశించారు. ఈ సమీక్షలో డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# బొత్తలపాలెంలో ఆరోగ్యలక్ష్మి మాతృ పోషక హార్

- **అంగన్వాడి కేంద్రాలు 1,2 ఆధ్వర్యంలో నిర్వహణ**

**పాలకీడు, విశాలభారతి:** మాతృ మరణాలను నివారించాలంటే వివిధ విటమిన్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ న్యూడిల్స్, ఫ్రైడ్ రైస్, కూల్ డ్రింక్స్ లు ఆరోగ్యానికి హానికరం. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి పచ్చదనాన్ని కాపాడాలి. పాలకీడు మండల కేంద్రం లోని బోత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు 1, 2 ఆధ్వర్యంలో' 'ఆరోగ్య లక్ష్మి మాతృ పోషకాహార్ కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎన్ఎం ఆర్ నాగేంద్ర మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, మాతృ మరణాలు నివారించడానికి ఐరన్ ఫాలిక్ యాసిడ్ మాత్రలు, క్యాల్షియం, విటమిన్స్, మినరల్ కార్బోహైడ్రేట్స్, ఖనిజ లవణాలు కలిగిన ఆకుకూరలు, పండ్లు, పప్పు సాంబార్ తో వివిధ రకాల విటమిన్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారానే మాతృ మరణాలు తగ్గుతాయని ఆమె తెలిపారు. బయట భోజనాలు తినుబండారాలు తినకూడదని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి కృషి చేయాలని, మరుగుదొడ్లను ఉపయోగించుకొని పచ్చదనం పరిశుభ్రతను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగేంద్ర, పంచాయతీ సెక్రెటరీ ఉప్పెల్లి బాబు, అంగన్వాడీ టీచర్లు జానకమ్మ, ప్రేమలత, ఆశా వర్కర్లు జ్యోతి, నాగ, సుకన్య, వెంకటేశ్వర్లు, ఏసు, ముత్తమ్మ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ మారతాయనడంలో అతిశయోక్తి లేదు

- **మరోసారి అధికారంలోకి వచ్చేందుకు శ్రమించాల్సిందే.**

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**

ప్రజలకు మళ్లీ నమ్మకం బలపడాలంటే.. ఆప్‌నకు ఉన్న ఆశాజ్యోతి ఆతిశీ. కేజ్రీవాల్ ఇటీవల కొంతకాలం పాటు జైలుకు పరిమితమైన నేపథ్యంలో.. పెండింగ్‌లో ఉన్న పథకాలను పూర్తి చేయడంతోపాటు తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పనితీరు వేగవంతం చేయడంతో పాటు ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలను మళ్లీ పట్టాలెక్కించాలంటే ఆమె నిర్విరామంగా, శక్తివంచన లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. ఇచ్చిన హామీలను వేగంగా నెరవేర్చడం.. ప్రజలకు మరింత చేరువైతేనే ఆప్ గెలుపు దిశగా దూసుకుపోగలదని విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికలకు కొద్ది నెలల సమయం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆతిశీ ముందున్న సవాళ్లివే..

మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్.. ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. దీంతో ఆప్ ప్రభుత్వానికి నిధుల కొరత ఏర్పడింది. దీనివల్ల రోడ్లు, నీటి సరఫరా, మురుగు కాలువలు, ఔషధాలు, మౌలిక సదుపాయాలు సహా మరికొన్ని సమస్యలను పరిష్కరించడం ఇబ్బందిగా మారింది. వీటిపై సీఎం ఆతిశీ ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంది. 'సీఎం మహిళా సమ్మాన్ యోజన' కింద అర్హులైన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ. వెయ్యి గౌరవ వేతనం అందిస్తామనే వాగ్దానాన్ని అమలు చేయాల్సి ఉంది. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల ముందు వీటితో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించాలి.




# డీమ్డ్ యూనివర్సిటీల హోదాను తక్షణమే రద్దు చేయాలి

**హైదరాబాద్, విశాలభారతి:** బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వర్గాల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని నివాసంలో కలిసి మెడికల్, డెంటల్ కాలేజీలకు ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీల హోదాను తక్షణమే రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయకుండా కేవలం డబ్బు ఉన్న ధనవంతుల పిల్లలకు మాత్రమే మెడికల్ ఉన్నత విద్యను అందే విధంగా విచ్చల విడిగా మేనేజ్ మెంట్ కోటా ద్వార సీట్లు అమ్ముకునే విధంగా విచ్చల విడిగా దోపిడీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుమతులను ఇవ్వడం వల్లన నూతన విద్యా చట్టం ద్వారా యుజిసినీ అడ్డం పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీలకు అనుమతులను ఇవ్వడం ద్వారా ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు మెడికల్ ఉన్నత విద్యను దూరం చేస్తూ సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ దివ్యాంగులను మోసం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలను చేపడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మేల్కొని ఈ ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కొండ ఏడుకొండలు, వినోద్, బాలరాజు, పవన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వేట్టైయాన్- ది హంటర్ సినిమా పెద్ద హిట్ అవుతుంది

## ఆడియో వేడుకలో సూపర్‌స్టార్ రజినీకాంత్



సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టైయాన్ ది హంటర్'. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. కె.ఇ.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. శుక్రవారం ఈ సినిమా ఆడియో వేడుకల చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో.. సూపర్‌స్టార్ రజినీకాంత్ మాట్లాడుతూ ''వేట్టైయాన్ ది హంటర్' సినిమా నిర్మాణం చేసిన లైకా ప్రొడక్షన్స్ సంస్థకి, మంజు వారియర్, రానా దగ్గుబాటి సహా ఇతర నటీనటులకు, సినిమాకు వర్క్ చేసిన టెక్నీషియన్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరికీ ధన్యవాదాలు. సాధారణంగా సినిమా హిట్ తర్వాత ఫ్లాప్ ఇస్తే హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లో ఓ టెన్షన్ ఉంటుంది. నెక్ట్స్ ఎలాగైనా హిట్ మూవీ ఇవ్వాలని అనుకుంటారు. హిట్ తర్వాత హిట్ మూవీ ఇవ్వాలనే టెన్షన్ అందరికీ ఉంటుంది. సాధారణంగా హిట్ కావాలంటే ఓ మ్యాజిక్ జరగాలి. అన్నీ అలా కుదరాలి. జైలర్ మూవీ హిట్ తర్వాత నేను కథలు విని, కొన్నాళ్లకు కథలు పెద్దగా వినటం మానేశాను. ఆ సమయంలో సౌందర్య, డైరెక్టర్ జ్ఞానవేల్‌ను కలిసింది. అప్పటికే నేను జై భీమ్ సినిమాను చూసి ఉన్నాను. సాధారణంగా మంచి సినిమాలను చూసినప్పుడు సదరు దర్శకులకు ఫోన్ చేసి మాట్లాడటం నాకు అలవాటు. కానీ ఎందుకనో జ్ఞానవేల్‌తో నేను మాట్లాడలేదు. ఆ సమయంలో సౌందర్య నా దగ్గరకు వచ్చి జ్ఞానవేల్ దగ్గర మంచి లైన్ ఉందని, వినమని నాతో చెప్పింది. అప్పుడే నాకు జ్ఞానవేల్ డైరెక్టర్ కావటానికంటే ముందు ఓ జర్నలిస్ట్ అని తెలిసింది. మరోసారి జైభీమ్ సినిమా చూశాను. ఎవరి దగ్గర దర్శకత్వ శాఖలో పని చేయని వ్యక్తి, జై భీమ్‌ను ఎంత గొప్పగా ఎలా తీశాడా అని ఆలోచించాను. తర్వాత జ్ఞానవేల్‌తో ఫోన్లో మాట్లాడి కలిశాను. మీరు సందేశాత్మక సినిమాలు తీస్తుంటారు. కానీ నాతో కమర్షియల్ సినిమాలు తీయాలి. మీ స్టైల్ వేరు, నా స్టైల్ వేరు అని చెప్పాను. తర్వాత తను చెప్పిన కథ విన్న తర్వాత నాకు నచ్చింది. దాన్ని డెవలప్ చేయమని చెప్పాను. పది రోజుల సమయం అడిగిన డైరెక్టర్.. రెండు రోజుల్లో మళ్లీ ఫోన్ చేసి నేను లోకేష్, నెల్సన్ స్టైల్లో కమర్షియల్ సినిమా చేయలేను.. నా స్టైల్లో నేను చేస్తానని అన్నారు. నాకు కూడా అదే కావాలని నేను అనటంతో ఆయన కథను తయారు చేశారు. తర్వాత సుభాస్కరన్‌ను కలిసి కథ చెప్పగా, ఆయనకు నచ్చింది. లైకా ప్రొడక్షన్స్ అంటే నా సొంత బ్యానర్‌లాంటిది. మీకు ఎలాంటి సినిమా కావాలో అలాంటి సినిమా చేద్దాం సార్ అన్నారు సుభాస్కరన్. మెల్లగా పెద్ద పెద్ద టెక్నీషియన్స్ సినిమాలో యాడ్ అయ్యారు. అమితాబ్ పాత్ర గురించి జ్ఞానవేల్ చెప్పి, ఆయనే చేయాలని చెప్పగా, నిర్మాతలతో మాట్లాడమని చెప్పాను. డైరెక్టర్‌గారు సుభాస్కరన్‌తో మాట్లాడి అమితాబ్‌ను ఒప్పించారు. అలా ఆయన టీమ్‌లో భాగమయ్యారు. ఎప్పుడైతే అమితాబ్‌గారు ఇందులో నటించటానికి ఒప్పుకున్నారని తెలిసిందో అప్పుడు నాలో ఉత్సాహం ఇంకా పెరిగింది. ఎందుకంటే వృత్తి పరంగానే కాదు, పర్సనల్‌గానూ అమితాబ్ నాకు ఇన్‌స్పిరేషన్ ఇచ్చిన వ్యక్తి. ఇప్పటి జనరేషన్ పిల్లలకు అమితాబ్‌గారు ఎంత పెద్ద నటుడో తెలియదు. నేను ఆయన్ని దగ్గర నుంచి చూశాను. ఫహాద్ ఫాజిల్ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఆ పాత్రను తనెలా చేస్తాడోనని అనుకున్నాను. తను చాలా సింపుల్‌గా యాక్ట్ చేసేశాడు. ఈతరంలో తనలాంటి నటుడ్ని నేను చూడలేదు. రామానాయుడుగారి మనవడిగా రానా నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. బయటకు నార్మల్‌గా మాట్లాడుతూ కనిపించినా, కెమెరా ముందుకు రాగానే యాక్టర్‌గా ఆయన మారిపోతారు. తను చాలా మంచి యాక్టర్. బాహుబలి సహా ఎన్నో సినిమాల్లో మెప్పించిన నటుడు. అనిరుద్ గురించి నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నా బిడ్డలాంటోడు. జ్ఞానవేల్ చాలా మంచి వ్యక్తి. తన కోసం ఈ సినిమా హిట్ కావాలని అనుకుంటున్నాను. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని, జ్ఞానవేల్ ఇంకా గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను` అన్నారు.

మితాబ్ బచ్చన్ మాట్లాడుతూ `రజినీకాంత్‌తో చాలా సంవత్సరాలుగా మంచి పరిచయం ఉంది. వృత్తి పరంగానే కాదు, వ్యక్తిగతంగానూ తను నాకెంతో సన్నిహితంగా ఉంటారు. రజినీకాంత్ పాత్ర గురించి, నా పాత్ర గురించి తెలిసిన తర్వాత నేను జ్ఞానవేల్ నెరేషన్ నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. రజినీకాంత్‌తో యాక్ట్ చేయటానికి గొప్పగా, గర్వంగా భావిస్తున్నాను. తను మనందరికీ ఓ మంచి గిఫ్ట్. గ్రేట్ హ్యూమన్ బీయింగ్. చాలా సింపుల్‌గా కనిపిస్తారు. అక్టోబర్ 10న వేట్టైయాన్ రిలీజ్ అవుతుంది. సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను` అన్నారు. డైరెక్టర్ కె.ఇ.జ్ఞానవేల్ మాట్లాడుతూ జై భీమ్` మూవీ హిట్ అయిన తర్వాత నాకు అవకాశం వస్తుందని తెలుసు. కానీ ఇలాంటి గొప్ప అవకాశం వస్తుందని అనుకోలేదు. సాధారణంగా జై భీమ్ హిట్ అయిన తర్వాత మంచి సినిమాలను అప్రిషియేట్ చేసే రజినీకాంత్‌గారి దగ్గరి నుంచి నాకు ఫోన్ వస్తుందని అనుకున్నాను. కానీ వారం దాటినా కూడా కాల్ రాలేదు. రెండో వారంలో సౌందర్య రజినీకాంత్‌గారు నాకు ఫోన్ చేసి అభినందించారు. అదే సమయంలో నాన్నగారికి మీ దగ్గర మంచి లైన్ ఉంటే చెప్పమని అన్నారు. నేను ముందు నమ్మలేదు. తర్వాత నా దగ్గర రెండు లైన్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఇన్‌టెన్స్ ఉన్న లైన్ అయితే, మరోటి కామెడీ టచ్‌తో సాగే కాన్సెప్ట్. ముందుగా సౌందర్యగారికి ఇన్‌టెన్స్ లైన్ తో ఉన్న వేట్టైయాన్ వినిపించాను. ఆమెకు ఈ లైనే నచ్చింది. తర్వాత రజినీకాంత్‌గారితో మాట్లాడాను. ఆయనకు సన్నివేశాలు రాసే సమయంలో ఆయన మాత్రమే చేయగలడు అనేలా మాస్ సన్నివేశాలు కుదిరాయి. కథ రాసుకునే సమయంలోనే అమితాబ్, ఫహాద్ ఫాజిల్, రానా.. ఇలా అందరినీ ఊహించుకునే రాసుకున్నాను. రజినీకాంత్‌గారు, లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఉండటం వల్లనే వారందరినీ ఈ సినిమాలో యాక్ట్ చేసేలా ఒప్పించగలిగాను. సుభాస్కరన్‌గారు కథ వినగానే మీకెలా కావాలో సినిమాను అలా చేయండి అన్నారు. ఆయన చెప్పినట్లుగానే తమిళ్ కుమరన్‌గారు నాకు సపోర్ట్‌ను అందించారు. రజినీకాంత్‌గారు, అమితాబ్‌గారి నుంచి లైఫ్ లెసన్స్ నేర్చుకున్నాను. అభిమానులు సినిమాను ఊహించుకున్న దాని కంటే ఎక్కువగానే వేట్టైయాన్ సినిమా ఉంటుంది. ప్రతి చిన్న మూమెంట్‌ను ఎంజాయ్ చేస్తారు`` అన్నారు.

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో క్రేజీ ఎంటర్‌టైనర్ #వెంకీఅనిల్03 పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్‌ను పూర్తయిన తర్వాత, ప్రస్తుతం హైదరాబాద్‌లోని RFCలో న్యూ షూటింగ్ షెడ్యూల్‌తో జరుగుతోంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖులు నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. తాజాగా ఈ సెట్స్ లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. RFCలో లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ #వెంకీఅనిల్3 సెట్స్ లో సందడి చేశారు. ఈ ఆన్-లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడి మధ్య సోదరభావం చూడటం డిలైట్ ఫుల్ గా వుంది. బాలయ్య రాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులు. అనిల్ రావిపూడి NBK ఆల్-టైమ్ హిట్ భగవంత్ కేసరిని రూపొందించారు, ఈ మూవీ SIIMAలో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్ గా కనిపించనుంది. ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామా ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్.



# విక్టరీ వెంకటేష్ మూవీ సెట్స్ లో నటసింహం నందమూరి బాలకృష్ణ



# 'FLASH BACK' లేనిది ఎవరికి?



యజ్ఞం, పిల్లా నువ్వు లేని జీవితం లాంటి బ్లాక్ బస్టర్ మూవీస్ ని అందించిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఏఎస్ రవికుమార్ చౌదరి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ గా ఓ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు. ఎఎస్ రిగ్వేద చౌదరి సమర్పణలో ఆద్య ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై కార్తీక్ రెడ్డి రాకాసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'FLASH BACK' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ని ఖరారు చేశారు. 'లేనిది ఎవరికి?' అనే క్యాప్షన్ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. న్యూ ఏజ్ స్టోరీతో రాబోతున్న ఈ మూవీకి ప్రముఖ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రభాకర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తుండగా, జేబీ మ్యూజిక్ అందిస్తున్నారు. సుద్దాల అశోక్ తేజ, వరంగల్ శ్రీను లిరిక్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి రైటర్ డైమండ్ రత్నం బాబు. ఫైట్ మాస్టర్ గా వెంకట్ వర్క్ చేస్తున్నారు.

గత కొంతకాలంగా శ్రీయ కోశ్చీవ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాతా ఈ భామ హద్దులు చెరిపేసి చెలరేగిపోతోంది. భర్త కోశ్చీవ్ తో పబ్లిక్ లోనే హగ్గులు, కిస్సులతో రెచ్చిపోతున్న శ్రీయ, ఫోటోషూట్ల విషయంలో దుమ్ము దులిపేస్తోంది. ఇలా అయితే లాభం లేదు. నేటితరంతో పోటీపడాలంటే తాడో పేడో తేల్చాల్సిందే అన్నట్టుగా ఉంది శ్రీయ వ్యవహారం. తాజాగా శ్రీయ మరోసారి తనదైన శైలిలో ఫోటోషూట్ లో రివీలింగ్ డ్రెస్ లో చెలరేగిపోవడం హాట్ టాపిక్ గా మారింది. శ్రీయ బ్లౌజ్ ఊహించిన దానికంటే స్పైసీగా డిజైన్ చేయడం ఇక్కడ గమనించదగినది. ఇది రొటీన్ కి భిన్నంగా తన ఇన్నర్ అందాలను ఒక రేంజులో ఎలివేట్ చేస్తోంది. సీనియర్ బ్యూటీ తగ్గేదేలే అన్నట్టుగా చెలరేగిపోయింది. శ్రియా శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యంత పాపులర్ నటీమణులలో ఒకరిగా వెలుగుతోంది. పెళ్లి తర్వాతా ఈ భామ షైన్ అవుతున్న తీరు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. శ్రీయ కంటే చాలా ఆలస్యంగా వచ్చి కనుమరుగైన చాలా మంది భామలతో పోలిస్తే ఇప్పటికీ అదే గ్లామర్ తో దుమ్ము రేపుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా శ్రియా శరణ్ తనను తాను ఆవిష్కరించుకుంటున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే SIIMA బిజినెస్ అవార్డ్ నైట్ ఈవెంట్‌కు హాజరైనప్పుడు గుబులు రేపే లుక్ తో కనిపించింది. ఇంతలోనే ఇప్పుడు టూమచ్ రివీలింగ్ డ్రెస్ లో దుమారం రేపింది. దీనికి ఒక నెటిజన్ స్పందిస్తూ `మిరుమిట్లుగొలిపే అందం` అని ప్రశంసించారు. శ్రియా శరణ్ చివరిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రీమియర్ అయిన హిందీ సిరీస్ `షోటైమ్`లో కనిపించింది. మిహిర్ దేశాయ్ - అర్చిత్ కుమార్ దీనికి దర్శకత్వం వహించారు. తారాగణంలో నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ వంటి పేర్లు ఉన్నాయి. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోమెన్ మిశ్రా , మిహిర్ దేశాయ్ ఈ షోను నిర్మించగా, ఆనంద్ భాస్కర్ సంగీతం అందించారు. తదుపరి తన ప్రాజెక్టుల గురించి ప్రకటించాల్సి ఉంది.

# మమ్మీ అయినా డోంట్ కేర్..



# 'శ్వాగ్' నుంచి సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.శ్రీవిష్ణు ను డిఫరెంట్ క్యారెక్టర్స్ లో ప్రజెంట్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్- గువ్వ గూటి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ శ్వాగ్ థర్డ్ సింగిల్ 'ఇంగ్లాండు రాణి' సాంగ్ ని రిలీజ్ చేశారు. వివేక్ సాగర్ క్యాచిగా స్కోర్ చేసిన సాంగ్ లో అనుభూతిగా రీతూ వర్మ క్యారెక్టర్ ని చాలా ఇంట్రస్టింగా ప్రజెంట్ చేశారు. స్వరూప్ గోలి లిరిక్స్ ఆకట్టుకున్నాయి. కైలాష్ ఖేర్ తన ఎనర్జిటిక్ వోకల్స్ తో కట్టిపడేశారు. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది.

# అశోక్ గల్లా హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రం ఘనంగా ప్రారంభం



ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించింది. ప్రతిభావంతుడైన యువ నటుడు అశోక్ గల్లా కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం.27 చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. సినీ ప్రముఖుల సమక్షంలో చిత్ర ప్రారంభోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. నమ్రత ఘట్టమనేని ఫస్ట్ క్లాప్ ఇవ్వగా, పద్మ గల్లా మరియు మంజుల స్వరూప్ తమ చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ చిత్ర బృందానికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అశోక్ గల్లాతో పాటు 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరి ప్రియ, 'కోట బొమ్మాళి పి.ఎస్' ఫేమ్ రాహుల్ విజయ్, శివాత్మిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అమెరికా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి యువ దర్శకుడు ఉద్భవ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ నెలాఖరు నుంచి చిత్ర బృందం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.